

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 172

గురువారం 24-9-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు



ఆహార, వ్యవసాయ, సమాజవికాస శాఖల కృషి సమన్వయానికి చర్యలు

ప్రత్యేక నివేదిక సిద్ధం చేసేందుకు ప్రధానిచే శ్రీ శంకర్ నియామకం

వ్యవసాయ పరిశోధన సంస్థకు ఎక్కువ అధికారాలు: మంత్రి సుబ్రహ్మణ్యం యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:

కేంద్రప్రభుత్వంలోని ఆహార, వ్యవసాయశాఖ కార్యక్రమాలను, సమాజవికాసాభివృద్ధిశాఖ కార్యవిధానాలను సమన్వయపరచేందుకు ఒక ప్రత్యేకనివేదికను తయారుచెయ్యవలసిందిగా పౌర విమానయానశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్‌ను ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఆదేశించారు.

శ్రీ శంకర్ లోగడ ఆహార వ్యవసాయ శాఖలో కార్యదర్శిగా పనిచేసివున్నారు.

ఆహార వ్యవసాయ, సమాజవికాసాభివృద్ధి శాఖలలో పరిశోధనలు, ప్రచారం, విస్తరణ కార్యక్రమాలలో ఒకరు జరిపినదే మరొకరు జరపకుండా నివారించేందుకు త్వరలో చాలా చర్యలు తీసుకొనబోతున్నట్లు తెలుస్తున్నది. ఇందువల్ల ప్రభుత్వవ్యయంతగ్గి అహారోత్పత్తి వృద్ధి చెందేందుకు అవకాశం వుండగలదన కొంటున్నారు.

భారత వ్యవసాయ పరిశోధనసంస్థకు మరింత స్వయం నిర్ణయాధికారమిచ్చేందుకు కొన్ని ప్రతిపాదనలను ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పరిశీలిస్తున్నారు. ప్రవీణులు, పరిశోధకులు ఎక్కువగా లభ్యమయ్యేందుకు అఖిలభారత వ్యవసాయ సర్వీసును విరమించే విషయమై కూడా ఆలోచిస్తున్నారు.

వ్యవసాయపరిశోధనల ప్రోత్సాహానికి మరి కొంతమొత్తం వెచ్చించబడగలదని కూడా తెలుస్తున్నది.

వ్యవసాయోత్పత్తిలో ఐదువంతుల వృద్ధి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: వ్యవసాయోత్పత్తుల అవసరాలను చూడగా చతుర్థ పంచవర్ష ప్రణాళికకాలంలో నూటికి కనీసం ఐదువంతులయినా ఉత్పత్తి వృద్ధికావలసి వుంటుందని ప్రణాళికలకు సంబంధించిన పార్లమెంటు సంప్రతింపుల సంఘ సమావేశంలో నిన్న వెల్లడి చెయ్యబడింది.

ప్లానింగ్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ అధ్యక్షతను జరిగిన ఈ సమావేశానికి ఆయన వ్యవసాయశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం. ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు, శ్రీ అశోక్ మెహతా, శ్రీ శ్రీమన్నారాయణ్, డాక్టర్ వి. కె. ఆర్. వి రావు (సంఘసభ్యులు) హాజరైనారు.

పై కనీసోత్పత్తికి చతుర్థ ప్రణాళికలో 3000 కోట్ల రూపాయలు ప్రత్యేకంచాలని తాత్కాలికంగా అంచనా వేశారు. తృతీయ ప్రణాళికలో కేటాయించినదానికంటె 1000 కోట్లు అది అధికం.

పంచవర్ష ప్రణాళికాంతానికి వ్యవసాయోత్పత్తి రెట్టింపు చెయ్యడం ప్రభుత్వ లక్ష్యమని తెల్పారు.

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలని, ఆహారోత్పత్తి వృద్ధికి కిసాన్ సమితులు నిర్వాటు చేయాలని సభవారు భావించారు. నూలుఘడ్‌లోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు వంటివి మరికొన్ని నెలకొల్పాలన్నారు. వ్యవసాయకార్మికులకు తగు ప్రోత్సాహమివ్వాలన్నారు.

రైతులకు ప్రోత్సాహం లభించేవిధంగా దీర్ఘకాలిక ధరల విధానం అనుసరించడం, నిధులు, సదుపాయాలు మొదలైనవి వారికి సులభంగా అందుబాటులో వుండేటట్లు చెయ్యడం అవసరమని కూడా సభలో తెల్పబడింది.

తాండవ రిజర్వాయరు

ప్రణాళికా సంఘం సుముఖత్వం

విశాఖపట్నం, సెప్టెంబరు 22 : తాండవ రిజర్వాయరు పథకానికి ప్రణాళికా సంఘం తాలూకు సాంకేతిక నిపుణుల సంఘం అనుమతించిందని, త్వరలోనే ప్రణాళికా సంఘం ఉత్తరువులు రాగలవని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుగారు రాజా శ్రీ పాగి సూర్యనారాయణరాజుగారికి తెలియజేశారు.

నరవపట్నం తాలూకాకు లాభించజేసే తాండవ రిజర్వాయరు కోసం శ్రీ సూర్యనారాయణరాజుగారు చిరకాలంగా కృషిచేస్తున్నారు. 14 లక్షలు ఖర్చుచేసిన తర్వాత ఈ పథకాన్ని చిటాత్తుగా ఆపివేశారు. జిల్లా కలెక్టరు శ్రీ విద్యాసాగర్ కృషి ఫలితంగా ఈ పథకానికి ఇప్పుడు రెండుకోట్లు మంజూరు జరిగినట్లు తెలుస్తున్నది. (స్వ. వి)

శ్రీ సంజీవరెడ్డిని మంత్రివర్గంనుంచి తొలగించాలి

ప్రధానమంత్రికి పార్లమెంటులోని 50 మంది ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: కర్నూలు రోడ్డు రవాణా కేసులో శ్రీ సంజీవరెడ్డిపై వచ్చినఆరోపణలు 'ఖండింపబడకుండా ఉన్నందున' ఆయనను కేంద్రమంత్రివర్గం నుండి తొలగించాలని కోరుతూ పార్లమెంటులోని 50 మంది ప్రతిపక్ష సభ్యులు ప్రధానికి ఒకవిజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

ఒక నిందితుడు ప్రాసిక్యూషన్ కేసును ఖండించినప్పుడు ఆ నిందితుని నేరస్థునిగా పరిగణిస్తూ కోర్టులు తమ తీర్పుల్లో సాధారణంగా ఈ పరిభాషను వాడతాయని, ఆ ఆరోపణలు నిరూపించబడినవనే దీని అర్థమని ఈ సభ్యులు తమ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి, శ్రీ సంజీవరెడ్డి న్యాయశాఖ నలహాపై 'అఫిడవిట్టు'ను దాఖలుచేసు కోనందున ఆ ఆరోపణలు అలాగే నిలబడి ఉన్నాయని ప్రకటించవున్నారు. ఆ ప్రకటనగూర్చి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి, ఆయన న్యాయశాఖ మధ్య తెరవెనుక నడవినదంతా ఒక కుటుంబ వ్యవహారమని. అందులో కోర్టుకు కాని, ప్రజలకు కాని ఆసక్తిలేదని విజ్ఞప్తిపత్రంలో పేర్కొనబడింది. శ్రీ సంజీవరెడ్డిని మంత్రివర్గంలో చేర్చుకునే ముందు ప్రధానమంత్రి సుప్రీంకోర్టు తీర్పును జాగ్రత్తగా పరిశీలించి ఉండాల్సిందని, ఇప్పటికైనా మించిపోలేదని, శ్రీ శాస్త్రి తమ పొరపాటును దిద్దుకుని శ్రీ సంజీవరెడ్డిని మంత్రివర్గంనుండి తొలగించాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

రాజకీయ ప్రయోజనాల కోసం ఉన్నత న్యాయస్థానాల తీర్పును ఉల్లంఘించటానికి ప్రయత్నించటం ప్రజాస్వామ్యంయొక్క పునాదులను సడలించటమేనని వారు తెల్పారు. ప్రధానికంటేపోలు ఏమైనాసరే అయన ఒక "జుడిషియల్ కమీషన్"ను వేసి, శ్రీ సంజీవరెడ్డిని తనపై వచ్చిన ఆరోపణలను పూర్వపక్షం చేయగల సర్వసాక్ష్యాలను కమీషన్ ముందుంచవలసిందిగా ఆదేశించాలని కోరారు.

విజ్ఞప్తి పత్రంపై సంతకాలు చేసిన వారిలో శ్రీ హీరేన్‌ముఖర్జీ, శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ ఏ. బి. వాజ్‌పేయ్, శ్రీమతి లక్ష్మీనాథ్, కవర్తి, శ్రీయుతులు హెచ్. వి. కామత్, హేంబారువా, యు. ఎం. త్రివేది, రామనోహర్ లోహియా, ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రభృతులు ఉన్నారు.

శాంతికోసం తీవ్రకృషి

నాగ అజ్ఞాతనాయకుల వాగ్దానం

కొహిమా, సెప్టెంబర్ 23 : నాగాలాండులో శాంతి సాధనకోసం జరిగే మంతనాలలో తాము విశాలదృక్పథంతో వ్యవహరిస్తామని, సట్టువిడుపులతో ప్రవర్తిస్తామని, తమ ఎత్తులను, అభిప్రాయాలను అన్నిటిని బహిరంగంగా ఈ మంతనాలలో అభివ్యక్తం చేస్తామని నాగజాతి అజ్ఞాత నాయకులు నిన్న ఇచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ నాయకులలో ముగ్గురు నిన్న చెడేమా గ్రామంలో బాహాటంగా బయటికివచ్చారు. ఇప్పుడు జరిగే మంతనాలవల్ల మంచి జరుగుతుందని తాము ఆశిస్తున్నట్లు వీరు పేర్కొన్నారు.

ఈ మంతనాలలో తమ ప్రతినిధులు మనుష్యులలో ఎటువంటి అరమరికలు పెట్టుకోకుండా వ్యవహరిస్తారని, భారతప్రభుత్వం ప్రతినిధులు గూడా ఇదేవిధంగా వ్యవహరించగలరని ఆశిస్తున్నామని అన్నారు.

నిన్న అస్సాం ముఖ్యమంత్రి శ్రీ నాలిహ్ నాగజాతి అజ్ఞాత ప్రతినిధులతో ప్రాథమిక సమాలోచనలు జరిపారు. ఆ మంతనాలు తమకు తృప్తికరంగా వున్నాయని, భారతప్రభుత్వం ప్రతినిధులమధ్య, నాగజాతి అజ్ఞాత ప్రతినిధులమధ్య జరిగే మంతనాలు సఫలం కాగలవన్న పెద్ద ఆశ తనకు ఏర్పడిందని శ్రీ చలహ్ అన్నారు.

కొలంబో, సెప్టెంబర్ 23: టోకియో ఒలింపిక్ పోటీలకు ఇద్దరు బాక్సర్లను, ఇద్దరు మార్క్స్‌మెన్‌ను, ఒక ఎథ్లెట్‌ను ఒక మల్లుని పంపడానికి సింహళం ఒలింపిక్ సంఘం తుదిసారి నిర్ణయించింది.



సెప్టెంబరు 20 వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ లండన్‌లో భారత హైకమీషనరు నివాసగృహంలో బ్రిటిష్ ప్రధాని సర్ ఎలెక్ డగ్లస్ హ్యూమ్‌కు విందుచేశారు. ఆ సందర్భంలో రాష్ట్రపతి బ్రిటిష్ ప్రధానితో కరచాలనం చేస్తున్న దృశ్యం —(యు. పి. ఐ.)

ఐర్ అధ్యక్షుని బహుముఖ ప్రజ్ఞ

టెలివిజన్‌లో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రస్తుతి

డబ్లిన్, సెప్టెంబర్ 23 : భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్ రాత్రి ఐరిష్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ అధ్యక్షుడు డీ వేలరా బహుముఖ సేవలను సంస్తుతించారు. ఒక్క మాటలో డీ వెలరా ఐరిష్ స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నం అని కూడా అన్నారు.

బర్మాడ్ భారతదేశాలు రెండూ సమితిలో సభ్యత్వం కలిగివున్నవి. ఈ రెండింటి పేరలు ఎన్నోచోట్ల సమితి అధ్యక్షాసన శాంతిస్థాపనా కృషిలో పాల్గొంటున్నవి. రెండింటి మధ్య ఈ విధమైన సహకారం కొనసాగాలనీ, విశ్వమానవ సమైక్యతకై ఇవిరెండూ కృషిచేయాలని నేను మనసారా వాంఛిస్తున్నాను. అని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

రాష్ట్రపతి రాత్రి శ్రీ డివాలెరా గౌరవార్థం విందుచేశారు. నిన్న శ్రీ రాధాకృష్ణన్ కార్యక్రమం అధ్యక్షభవనంలో ప్రధాని లీమస్‌తో సమాలోచనలతో ప్రారంభమయింది. తర్వాత ఆయన ఆర్చర్ గుట్టమీది ఐరిష్ దేశభక్తుల సమాధులవద్దకు వెళ్ళి శ్రద్ధాంజలి సమర్పించారు. ఆ కార్యక్రమం సంప్రదాయ పద్ధతిలో సకల లాంఛనాలతో జరిగింది.

1916 ఈస్టర్‌రోజులలో ఐరిష్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, దరిమిలా బ్రిటన్‌వారిచే ఉరితీయించబడిన వారి సమాధులు అవి. ఆ తిరుగుబాటుకు నాయకులైన పాట్రియాగ్ పియర్సీ, జేమ్స్ కన్నోల్లీలతో సహా 7 గురి సమాధులు అక్కడ వున్నాయి.

పిమ్మట శ్రీ రాధాకృష్ణన్ అధ్యక్షుడు డివాలెరా చేసినవిందుకు హాజరైనారు. అప్పుడు శ్రీ డివాలెరా 1919 లో అమెరికా పశ్చిమ కోస్తా హిందుస్తానీ సమాజంవారు శాన్‌ఫ్రాన్సిస్కోలో తనకు బహూకరించిన ఒక ఖడ్గాన్ని రాష్ట్రపతికి చూపించారు. తాము దానిని ఉపయోగించలేదని చలోక్తిగా చెప్పారు.

నిన్న మధ్యాహ్నం బర్మాడ్ జాతీయ విశ్వవిద్యాలయం డాక్టర్ రాధాకృష్ణన్‌కు గౌరవ 'డాక్టర్ ఆఫ్ లాస్' పట్టా ఇచ్చి సత్కరించింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య మైకేల్ టియర్నీ 8 నిండ్ల క్రితం జవహర్‌లాల్ నెహ్రూకు ఈ గౌరవ పట్టాను ఇచ్చే భాగ్యం తమకుకలిగిందనీ, ఆ మహారాజ నీతివేత్త గతించినందువల్ల కలిగిన ఎడబంధాన్ని తిరిగి అనుబంధించుకునే అవకాశం ఈ రూపేణా సమకూరిందనీ అన్నారు.

రాజా అక్టోబరు 3 నాటికి న్యూఢిల్లీకి తిరిగి వస్తారు.

నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ శాస్త్రి ఒరిస్సా వ్యవహారం ప్రస్తావిస్తూ విద్యార్థి ప్రదర్శనల ఫలితంగా రాజీనామా చేయాలని శ్రీ మిత్ర చేసుకున్న నిర్ణయాన్ని శాసనసభ కాంగ్రెసుపార్టీ ఆమోదించలేదని అందుకే పదవినుంచి తప్పుకోరాదని ఆయన విశ్వసించిందని తెలిపారు. గవర్నరుకు ఆయన తన రాజీనామాను సమర్పించలేదు గనుక పార్టీ బాయ్‌కుని గా ఆయన తిరిగి ఎన్నిక ప్రసక్తేలేదని చెప్పారు.

పశ్నోత్తరాల అనంతరం శ్రీ లోక్‌నాథ్ మిశ్రా ప్రసంగిస్తూ శ్రీ మిత్రాపై చేయబడిన తీర్మానాన్ని ఆరోపణద్వారా ప్రధాని ఒక ప్రకటన చేయాలన్నారు. శ్రీ ఎ. డి. మాట్టాడుతూ దర్యాప్తు సంఘం నియమించాలని కోరారు. రాష్ట్రాలలో మామూలు రాజ్యాంగ బద్ధపరిపాలన సాగుతుండగా ఇట్టి ఆరోపణలను కేంద్రప్రభుత్వం దర్యాప్తు చేయడం సబబోకాదో రాజ్యాంగరీత్యా తేలవలసివున్నదన్నారు.

నెహ్రూ బొమ్మతో నాణెముల ముద్రణ

ప్రతికూలపక్షాల ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: జవహర్‌లాల్ నెహ్రూ బొమ్మతో రూపాయి, అర్ధరూపాయి నాణెములను ముద్రించే ఉద్దేశాన్ని శ్రీయుతులు పి. కె. దేవ్, హెచ్. వి. కామత్, ఎస్. ఎం. బెనర్జీ, ఎం. ఎస్. ఆనే ప్రభృతులు నేడు లోక్‌సభలో తీవ్రంగా విమర్శించారు.

రాజకీయపక్షాల నినాదాలు, సందేశాలువున్న కరెన్సీనోట్ల చెలామణిని నిషేధించే బిల్లుపై చర్చలో ఈ ప్రస్తావనను వారు తెచ్చారు.

ఒకపార్టీ నాయకుని బొమ్మతో నాణెములు చేయటాన్ని తమ పార్టీ సహించజాలదని స్వతంత్రపార్టీకి చెందిన శ్రీ పి. కె. దేవ్ అన్నారు.

కాంగ్రెస్‌కు చెందిన శ్రీ జె. బి. ముత్యాలరావు లేచి జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ నాయకుడన్నారు.

నెహ్రూ ఒక పార్టీ ప్రభుత్వానికి అధిపతి మాత్రమేనని రాజ్యాధిపతికాడనీ, ఏదెట్లా వున్నా ఆయనను గౌరవించే ఉత్తమమార్గం ప్రజాస్వామ్య సిద్ధాంతాలను ఆచరణలో పెట్టటంగాని, నాణెముంపై బొమ్మలు ముద్రించటంకాదనీ శ్రీ దేవ్ అన్నారు.

ఒక రాజకీయ నాయకుని బొమ్మగల రూపాయినాణెం 'చెల్లరానిది' అయిపోదా అని కూడా ఆయన అడిగారు.

ప్లానింగ్‌మంత్రి బి. ఆర్. భగత్ ఈ బిల్లు కరెన్సీ నోట్లకు సంబంధించిందేకాని నాణెములకుకాదనీ, కనుక శ్రీ దేవ్ పేర్కొన్న అంశం అప్రస్తుతమనీ అన్నారు.

భువనేశ్వర్ కాంగ్రెస్ సందర్భంలో గోవ బంధు దాస్ బొమ్మతోవేసిన పోస్టు టిక్కీలు మాదిరిగానే నెహ్రూ నాణాలు కూడా రాజకీయ ప్రచారానికి ఉపకరిస్తాయని శ్రీ దేవ్ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీకి చెందిన కె. కె. వారియర్ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ నాయకుడు కాదని ఎవరూ అనరనీ, కాని ఒక ప్రభుత్వాధిపతి గౌరవార్థం నాణెములు ముద్రించటం అభ్యంతరనీయమనీ అన్నారు.

కాంగ్రెస్‌కు చెందిన హెచ్. సి. హెడా నెహ్రూ జాతీయ నాయకుడని ప్రశంసించినవారూ, నెహ్రూ స్మారక సంఘాలలో సభ్యత్వంకోసం ఉవ్విళ్ళూరేవారూ ఇటువంటి అభ్యంతరాలు లేవదీయటం చోద్యంగా వున్నదన్నారు. కొందరు రాజకీయ నాయకులు జాతీయ నాయకులు కాగలుగుటలేనీ బ్రిటన్‌లో సర్ విన్‌స్టన్ చర్చిల్ అటువంటివారని ఆయన అన్నారు.

కామత్: కాని అక్కడ చర్చిల్ నాణాలు లేవే?

హెడా: అక్కడ నాణాలపై ఏలిక బొమ్మ మాత్రమే వేయటం సంప్రదాయం. అందుచేత చర్చిల్ నాణాలులేవు. ఈ దేశంలో కాంగ్రెస్‌కు ఓటువేయనివారు సైతం నెహ్రూను గౌరవించేవారు.

కామత్ : ప్రధానమంత్రిగా కూడా మేము ఆయనను ప్రశంసించాము ముందు గాంధి నాణాలు వేయండి.

జనసంఘానికి చెందిన ఆర్. ఏ. బడే, నెహ్రూనాణాలను వేయదలచటంలో ప్రభుత్వ ఉద్దేశం కాంగ్రెసు ప్రచారంసాగించటమేనని, గాంధి, తిలక్, బోస్ బొమ్మలతో నాణాలు వేయనప్పుడు నెహ్రూబొమ్మతో ఎందుకు వేయాలనీ అన్నారు.

శ్రీ ఎం. ఎస్. అనే (స్వ) తన గౌరవార్థం నాణాలను వేస్తారంటే నెహ్రూయే ముందు బందించి వుండేవారనీ, ఇది వెనుకటి రాజరిక ధోరణినిమాపుతున్నదనీ, నెహ్రూ నమ్మిన ప్రజాస్వామిక సిద్ధాంతాలకు ఇది విరుద్ధమనీ అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (స్వ) నెహ్రూ అందరి గౌరవాన్ని అందుకొన్న ప్రియతమ నాయకుడనీ ఈ దేశపు మహాపురుషులలో ఒకడనీ అనటంలో సందేహంలేదనీ, కాని ఆయన దేశానికంటే గొప్పవాడుకాడనీ అన్నారు. వ్యక్తి ఆరాధన తగదనీ, నెహ్రూ ప్రతిష్ఠను రూపాయి, అర్ధరూపాయిస్థాయికి దిగజారాదనీ కూడా అన్నారు. గాంధి, బోసుల నాణాలు ఎందుకు వేయరాదనికూడా ప్రశ్నించారు.

శ్రీ ఎస్. ఎస్. చతుర్వేది (కాం) నెహ్రూను పార్టీ నాయకుడుగా పేర్కొనటాన్ని నిరసించారు. నెహ్రూ జాతీయనాయకుడు. మన మహాపురుషుల్ని గౌరవించటం ఎట్లాగో మనం నేర్చుకోవాలి. నెహ్రూ బొమ్మతో నాణాలువేస్తే ప్రజాస్వామ్యం ఎట్లా దెబ్బతింటుందో నాకు బోధపడటం లేదు. నెహ్రూ నాణాలు వేయటంవల్ల కాంగ్రెసుకు రాజకీయ ప్రయోజనం కలుగుతుందనే వాదాన్ని నేను అంగీకరించజాలను. అని శ్రీ చతుర్వేది అన్నారు.

మంత్రి భగత్ చర్చకు జవాబిస్తూ నెహ్రూ నాణాలు వేయటం అనేది లేదనీ, ఈ సభకో ప్రాముఖ్యతకి మనస్సుకు సంబంధించిన విషయమనీ, నెహ్రూను గౌరవించటానికి తలపెట్టిన పథకాలు కొందరికి నచ్చకపోవచ్చునని, కాని ఆ విషయంపై వివాదం లేవదీయటం తగదనీ, విషయంలోకి పోవటం తమకు ఇష్టంలేదనీ అన్నారు.

పోలే అసలు బిల్లును అందరూ సమర్థించారనీ, వచ్చిన కొన్నిసూచనలను ప్రభుత్వం పరిశీలిస్తుందనీ అన్నారు. బిల్లు ఆమోదించబడింది.

హుస్సేన్ సాగర్ టాంకురోడ్డు వెడల్పుచేసేందుకు వ్యతిరేకత

కార్పొరేషన్ సమావేశంనుంచి ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణ

హైదరాబాద్, సెప్టెంబర్ 23: హుస్సేన్‌సాగర్ కట్టను వెడల్పు చేయడానికి కార్పొరేషన్ పూనుకున్నందుకు, ఓటర్ల జాబితాలను ముద్రించిన తీరుకు అసమ్మతిగా నిన్న సాయంత్రం మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశమునుండి ప్రతిపక్ష సభ్యులు నిష్క్రమించారు.

మేయరు శ్రీ యం. ఆర్. శ్యామూరావు అధ్యక్ష స్థానములో వున్నారు.

ఈ సమావేశములో మరొక విశేషమేమంటే కార్యవర్గమును విమర్శించుటలో కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఏకమైనారు.

ప్రారంభములోనే సమావేశము రు1,71,200 లు ఖర్చుతో జైగూడా కబేళా అభివృద్ధికి గాను స్థాయిసంఘం చేసిన సిఫార్సును ఆమోదించారు.

ఓటర్ల జాబితాల అవకతవక ముద్రణపై ఆరగంటసేపు చర్చ జరిగింది.

దునియోజకవర్గాలవారీ జాబితాలనంస్కరణకు రు 32,500 లు మంజూరు కోరుతూ శ్రీ రాంరావు డోకే ప్రతిపాదించిన స్థాయిసంఘం తీర్మానముపై జరిగిన చర్చలో శ్రీ యాదగిరి (కాంగ్రెసు) శ్రీ ఇ. వి. పద్మనాభన్ (యు.సి. ఎఫ్) శ్రీ గోవిందసింగ్, శ్రీయుతులుచేంద్రపురి గోస్వామి, సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ, లక్ష్మీనారాయణ, అహమ్మద్ హుస్సేన్, హెచ్. శంకరరావు, శ్రీమతి కున్వార్ రాణి పాల్గొని ఓటర్ల జాబితాల ముద్రణతీరును తీవ్రముగా విమర్శించారు. ఓటర్ల జాబితాల ముద్రణ చాలా సెద్దపని అనీ, తప్పులనన్నూ పుంటాయని శ్రీ సయ్యద్ రహమత్ అలీ (కాంగ్రెసు) అన్నారు.

ఇకముందు ఇల్లాంటి తప్పులు జరుగకుండా చూస్తామని కమిషనర్ శ్రీ అజీత్‌సింగ్ హామీ ఇచ్చారు.

సర్దార్ పటేల్‌రోడ్‌లో ఈతకొలను నిర్మాణమునకు రు 2,63,700 లు మంజూరు చేశారు.

హుస్సేన్‌సాగర్ కట్టను వెడల్పుచేసే విషయం చర్చకు వచ్చినప్పుడు ఇరుపక్షాలవారు మురికివాడల నిర్మూలనకు ముందు ప్రాధాన్యము ఇవ్వాలని అన్నారు. చర్చలో శ్రీమతి సరోజినీ రెడ్డి, శ్రీమతి ఖదీజా అలంఖుంద్ మీరీలు పాల్గొన్నారు.

పేదప్రజల అభివృద్ధికి ఉద్దేశించిన పథకాలు అల్లావుండగా ఇల్లాంటి పథకాల అమలు బాగాలేదని, మురికివాడలుల నిర్మూలనకు ముందు ప్రాధాన్యము ఇవ్వాలని శ్రీమతి ఖదీజా అలింఖుంద్ మీరి చెప్పారు.

శ్రీదేవేంద్రపురిగోస్వాము (ఎస్. సి. పి.) అత్యవసరపరిస్థితివున్న సమయంలో దుబారా ఖర్చును తగ్గించాలన్నారు. శ్రీ ఇ. వి. పద్మనాభన్ (యు. పి. ఎఫ్) చెరువుకట్ట పొడవునా గొడకట్టేబదులు 'రిటైనర్‌వాల్'ను పునరుద్ధరించాలని సూచించారు.

శ్రీ యుతులు నజీరుద్దీన్ యాదగిరి, అహమ్మద్ హుస్సేన్ శ్రీమతి ఖదీజా అలంఖుంద్‌మీరీలు కూడా రోడ్డు వెడల్పుచేసే పథకమును నిరూపించారు.

ప్రతిపక్షమువారు నిష్క్రమించినతరువాత చెరువుకట్ట రస్తాపునర్నిర్మాణానికు ముందు దశ కొనసాగించగోరే స్థాయిసంఘం తీర్మానము ఆమోదించబడింది. ఒక కాంగ్రెసు సభ్యుడు తటస్థముగా వున్నాడు.

ఆరోపణల విచారణ

పట్నాయక్ సంసిద్ధత

భువనేశ్వర్, సెప్టెంబరు 22: రాష్ట్రపతికి ప్రతిపక్షాలు సమర్పించిన వినతి పత్రంలో తమపైన, మాజీమంత్రులపైన, ప్రస్తుత ముఖ్యమంత్రిపైన, ఇతరమంత్రులపైన చేయబడిన ఆరోపణలు గురించి విచారించడానికి ఒక సంఘాన్ని వేయడం తమకు సమ్మతమేనని మాజీముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నేడు శాసనసభలో ప్రకటించారు.

ఉపసభాపతి శ్రీ లోక్‌నాథ్ మిశ్రాపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చలో మాట్లాడుతూ శ్రీ పట్నాయక్ ఆ విధంగా చెప్పారు. తీర్మానం మూజువాణి ఓటుతో త్రోసివేయబడింది. చర్చ రెండు రోజులలో మొత్తం పాలుగున్నర గంటలసేపు సాగింది.

ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగిందవల సిందిగా శాసనసభ కాంగ్రెసుపార్టీ వెల్లడించిన కోర్కెను ఏ పరిస్థితులో తాము ఆమోదించనదీ వివరించేస్తూ శ్రీ వీరేన్‌మిత్ర ఒక లేఖను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు వ్రాసినట్లు తెలియవచ్చింది. ఈ లేఖను అక్టోబరు మొదటివారంలో కాంగ్రెసు కేంద్ర పార్లమెంటుకిటీరు పరిశీలిస్తుంది. శ్రీ కామరాజ్ అక్టోబరు 3 నాటికి న్యూఢిల్లీకి తిరిగి వస్తారు.

టాంకిన్ సింధుశాఖ :

"కమ్యూనిస్టు సరస్సు కాదు" రస్క్ ప్రకటన

అమెరికా సైనికశక్తిపై మెక్‌నమారా వివరణ

శాన్‌ఫ్రాన్సిస్కో, సెప్టెంబర్ 23: "టాంకిన్ సింధుశాఖ 'కమ్యూనిస్టు సరస్సుకాదు" ఈ విషయంలో ఉత్తరవియత్నాంవాదాన్ని అమెరికా అంగీకరించడంలేదు" అని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇచ్చట పత్రికా విలేఖరుల గోష్ఠిలో విశదంచేశారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "టాంకిన్ సింధుశాఖ అంతర్జాతీయ జలప్రదేశమనే అమెరికా అభిప్రాయం. అందువల్ల ఆప్రాంతంలోకి అమెరికా యుద్ధనౌకలు వెడుతూనే వుంటాయి. అందుకు ఆటంకం అంటూ ఎటస్థమైతే, వెంటనే అట్టి ప్రత్యుత్తరం ఇవ్వడం జరుగుతుంది.

"ఆ సింధుశాఖలో అమెరికా తేలేపకు సంచారం చేస్తుంది. ఈ సంచారం స్వేచ్ఛకు ఆటంకం ఏర్పడదనే భావిస్తున్నాము.'

ఇదిఇట్లా వుండగా అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో డల్లాస్‌నగరంలో మాట్లాడుతూ అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా అమెరికా సైనిక శక్తినిగూర్చి వివరించారు. ఆమెరికా సైనికశక్తి చాలా గొప్పదని, ఎవరు అమెరికామీద దాడిజరిపినా నాశనం అయిపోతారని, అటువంటి దాడి ఆత్మహత్యతో సమానం అని హెచ్చరించారు.

రష్యా చైనాలను ఎటువంటి విపరీత పరిస్థితులలో సైనా నాశనం చేయగల సామర్థ్యం అమెరికాకు వున్నదన్నారు. ఈ సంగతి అమెరికా విరోధులకుగూడా తెలుసునని, అందువల్లనే అణ్యస్త్రయుద్ధం వచ్చే సావకాశం లేకుండా పోతున్నదని ఆయన విశదంచేశారు.

అమెరికా ఆయుధాగారంలో త్వరలో కొత్త ఆయుధాలు చేర్చబడతవని, కొత్తరకంఖండాంతర వేది అస్త్రాలు, జలాంతర్గాములు మంచి ప్రయోగింపబడే కొత్తరకం చోదిశాస్త్రం ఈ రకం ఆయుధాలలో వున్నాయని వెల్లడిచేశారు. ఈ కొత్త చోదిశాస్త్రం పూర్వపువాటికన్నా వెయ్యిమైళ్లు ఎక్కువదూరం పోగలదన్నారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబర్ 22: హెచ్. ఎస్. సి. ఎస్. ఎల్. సి. పరీక్షలు 1965 మార్చి 19 న ప్రారంభమౌతాయి. అక్టోబరు 20, రు 2 ల అపరాధ రుసుము లేకుండా అక్టోబరు 31 దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు లేదిగా నిర్ణయించారు.

నేషనల్ ట్రాన్సిస్టర్

రూ. 68/- కు మాత్రమే!

అన్ని ట్రాన్సిస్టర్లు జపాన్‌లో తయారు కాబడినవి. శక్తివంతమైన రిసెప్షన్. 2 గంటలు నడవంచేదము. పెద్ద దేశీయోత్పత్తిగలదము. [illegible] సంగీతము వినుటకు వీలుగా [illegible] బడును. వినుటకు పూర్తిస్థితిలో వుండబడును. [illegible] ఇవ్వబడును.

VERMA & CO., (A.P.M.), Post Box No. 1222, Delhi-6

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబర్ 22 : అక్టోబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.46
ముగింపు ధర	31.56

వర్గప్రకటనలు

వైద్యము

మీరు తవాసీలు, బెడ్‌షీట్లు, పిరలు, టాక్కా గుడ్డలు ఇంతేకాకుండా బహుమతిసామానులతో చేరుగా మావద్ద తక్కువ ధరలకు కొనవచ్చును. వివరములకు: Padma Mutual Benefit Syndicate BhavaniP.O.(S.I)

కావలెను

నెలకు 120 రు. నుండి 220 రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, P.U.C. H.S.C. S.S.L.C; and Matric Passed or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 1 రు. ఎం.ఒ., పంపిన ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును. Principal, B.T & T.T. College, Brodipet, Guntur-1 (Regd. By Govt.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నోటీసు

క్రింద తెలుపబడిన పరిశ్రమలు సరఫరా చేయుటకు సీలుచేసిన కవర్లలో కొటేషనులు క్రింద సంతకముచేయబడిన వారిచే కోరబడుచున్నవి.

1. వివిధ రకములలో పాకింగ్ సామానులు.
2. వివిధ రకములలో రబ్బరు స్పైపులు.

టెండరుచేయు అనక్తిగలవారు, టెండరు ఫారములకై మాపరంటెండింగ్ ఇంజనీరు, జనరేషన్ సర్కిల్, విశాఖపట్నమువారికిగాని లేక వారియొక్క అసిస్టెంటు ఇంజనీరు, టెక్నికల్, జనరేషన్‌వారికి గాని స్వయముగా గాని, పోస్టుద్వారాగాని సంప్రదించి టెండరు ఫారములు 30-9-64 తేదిలోపల ఉచితముగా పొందవచ్చును. టెండరు ఫారములు కావలసిన వారు బిటమే లేక బిటముల వివరములు స్పష్టముగా టెండరు ఫారములు కోరునపుడు తెలియ చేయవలెను.

(సం) షంభో మోహన్‌లాల్
మాపరంటెండింగ్ ఇంజనీరు/జనరేషన్

మహారాజరాజశ్రీ గురజాల డిస్ట్రిక్టు ముసనఫ్ కోర్టులో

O.P. 29/61 I.A. 381/1964

పిటిషనరు : వడ్డవల్లి పున్నమ్మ.

రెస్పాండెంట్లు : (1) వడ్డవల్లి సత్యనారాయణ (2) వడ్డవల్లి బ్రహ్మానందం. మై॥ గా॥ IA 597/61 వడ్డవల్లి సత్యనారాయణ (3) కంచేటి నారాయణమ్మ (4) జాజ్జారి సుబ్బాయమ్మ (5) సాన్నం తుల శమ్మ (6) లింగా వెంకమ్మ మై॥గా॥ భర్త I.A.598/61 లింగా పిచ్చయ్యఅనువార్లకు.

ఈ వెంబరు O.P. 29/61 లో శ్రీ కోర్టు వారిచే పిటిషనరు పొందబడిన తేదీ 20-3-1962, శెక్షషన్ సర్టిఫికెట్టు దాఖలా షెడ్యూలు లేటు వడ్డవల్లి పున్నయ్య గారి తాలూకు వేసనల్ ప్లాను సేవింగ్స్ సర్టిఫికెట్లు షెడ్యూలులోని శక్యూరిటీస్ డిపాజిట్స్‌లో యాడ్ చేయించుట ద్వారా సదరు షెడ్యూలును సవరణ చేయించ వలసినదిగా, పిటిషనరు, పిటిషన్ దాఖలు చేసినందున వల్లి కేషన్ నిమిత్తము 19-10-64 తేదికి వాయిదా చేసినారు గనుక సదరు తేది పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై స్వయంగా గాని, వకీలుద్వారా గాని, మీ ఆక్షేపణలు శ్రీ కోర్టు వారితో మనవి చేయుటకు తెలియ జేయడమైనది. K. లక్ష్మయ్య
పిటిషనరు తరపు అడ్వకేటు.

ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు నోటీసు

No. B.B.Sup 947/64Dt.15-9-64

డిగ్రీలు, సైటిల్సు, పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమాలు యిచ్చుటకు రాబోవు కాన్వొకేషన్ వాల్తేరు, యూనివర్సిటీ ఆవరణములో తేదీ 12-12-1964 సా॥ 5 గంటలకు జరుగును. ఈ కాన్వొకేషన్‌లో వారియొక్క డిగ్రీ లనుగాని, సైటిల్సుగాని లేక పోస్టుగ్రాడ్యుయేటు డిప్లొమాలను స్వయముగా గాని లేక యిన్ అబ్సెన్షియా ద్వారా పొందగోరు అభ్యర్థులు వారి అప్లికేషనులను నిర్ణయించబడిన ఫారములను మరియు నిర్ణయించబడిన దుసుమును చెలానురూపముగా చెల్లించి రిజిస్ట్రారు వారికి తేది 21-11-64 నగాని, అంతకు ముందు గాని చేరునట్లు పంపగలెను.

21-11-64 తేదికి తరువాత అందిన అప్లికేషనులు ఆంగీకరించబడవు. కనుక అభ్యర్థులు వారి అప్లికేషనులను వీలయినంత త్వరగా పంపవలసిందిగా కోరబడుచున్నారు. పైన వాటికి సంబంధించి అచ్చు వేయబడిన దరఖాస్తు ఫారములు స్వయముగా గాని, పోస్టుద్వారా గాని యూనివర్సిటీ ఆఫీసులో పొందవచ్చును. పోస్టుద్వారా అప్లికేషను ఫారము పొందగోరు ప్రతి ఒక్కరు అభ్యర్థనతోపాటు పూర్తి అడ్రసు గల కవరును, దానికి సరిపోవు స్టాంపులను అంటించి పంపవలెను.

దరఖాస్తులు కావలసినవారు తమ అభ్యర్థనలోపాటు చారెడన్ని స్టాంపులు అంటించబడి పూర్తి చిరునామా గల కవరును జత చేయవలయుడల వాటిని పరిశీలింపరు.

స్వయముగా గాని లేక ఇన్‌అబ్సెన్షియా ద్వారా గాని డిగ్రీలు పొందగోరు అభ్యర్థులకు రెండు వేర్వేరు అప్లికేషను ఫారములు యివ్వబడును. స్వయముగా లేక ఇన్‌అబ్సెన్షియా ద్వారాగాని కాన్వొకేషనులో డిగ్రీ పొందగోరు విషయమును అభ్యర్థులు అప్లికేషను ఫారము తక్కె దరఖాస్తు చేయునపుడు తెలుపవలయును.

ఎం. వి. రాజగోపాల్,
వాల్తేరు 15-9-64 } రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు.

విశాఖపట్నం చేరిన బర్మా కాందిశీకులు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, సెప్టెంబరు 22 : శుక్రవారి దాదాపు 500 మంది కాందిశీకులు బర్మా నుండి ఇక్కడకు వచ్చారు. వీరిలో ఎక్కువ మంది తెలుగు వారే. వీరిలో పిల్లలు, బర్మాకు వెళ్లినవారూ, వారి సంతతివారు. శరణార్థులలో బర్మా నుండి మొట్టమొదటి వారే ఇక్కడకు ఆగస్టు 12వ తేదీన వచ్చిన 12వ తేదీన వచ్చిన 12 గంటలకు వచ్చింది. ప్రాణాలు దిగబట్టుకొని, దారిద్ర్యాన్ని ఒడిగట్టుకుని ఈ కాందిశీకులకు కావలసినది స్వదేశీయుల ప్రేమానురాగాలు.

ఈ శరణార్థులకు పునరావాసం కల్పించుటానికి, సదుపాయములు కల్పించటానికి గాను కేంద్ర ప్రభుత్వము డబ్బు మంజూరు చేస్తున్నది. పునరావాసాది కార్యక్రమాలను కొనసాగించుటకు జిల్లా కలెక్టరు పర్యవేక్షణ క్రింద ఒక ప్రత్యేకాధికారిని రాష్ట్ర ప్రభుత్వము నియమించినది.

ఆగస్టు 12వ తేదీన వచ్చిన కాందిశీకులకు, ప్రత్యేకాధికారి, అయిన సిబ్బంది కల్పించవలసిన సదుపాయములు ఆసంతృప్తి కరంగానే ఉండినవని చెప్పుకోవాలి. అయితే లోటుపాట్లను జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. విద్యాసాగర్ సవరించారు. కొందరు అధికారులు కూడా కొన్ని లోపాలను సవరించారు. మొత్తం మీద కాందిశీకులు ఇక్కడకు వచ్చినప్పటి నుండి 15 రోజులు సంతృప్తికరంగానే గడచిపోయినది. ఇక్కడకు 10 మైళ్లలోని 4 గ్రామాలు దగ్గర ఈ కాందిశీకులకు తాత్కాలిక శిబిరమును ఏర్పాటు చేశారు. నిజానికి ఈ కాందిశీకులకు వారి గ్రామములు పేర్లా, చెప్పలేని స్వగ్రామాల పేర్లా తెలుసు. కాని ఏ గ్రామాలకు వెళ్లితే బలుకరించేవారున్నారో లేదో, తమ జీవనోపాధికి వృత్తులున్నాయో లేదో తెలియని స్థితి ఉన్నందున ఈ కాందిశీకులలో చాలా మంది తమ కుటుంబాలతో తమ పూళ్లకు వెళ్లకుండా ఇక్కడే ఉండిపోయారు. బొర్రకనుములలో డి. బి. కె రైల్వే మార్గ నిర్మాణ కార్యక్రమంలో పనులు కల్పించి, చాలా మంది కాందిశీలను కలెక్టరు శ్రీ విద్యాసాగర్ అక్కడకు పంపారు అక్కడకు వెళ్లారో లేదో "మాకు ఈ ప్రాంతము బాగుండలేదు అంటూ 102 మంది కాందిశీకులు తిరిగి ఇక్కడకు వచ్చేశారు. ఇలా తిరిగి వచ్చిన వారంతా సౌమ్యులు కాదనడం సబబు కాదు.

చిన్నా పెద్దా విచక్షణ లేకుండా కాందిశీకులకు ఒక్కొక్కరికి రోజుకు 80 పైసలు ఇవ్వడానికి ప్రభుత్వంలో నిర్ణయించ బడినా, డబ్బు చేతికివ్వకుండా ఒక సంస్థ ఆధ్వర్యం క్రింద అన్నం వండించి, ప్రత్యేకాధికారి ఈ కాందిశీకులకు అన్నం పొట్లాలు ఇస్తుండేవారు ఈ పద్ధతి శరణార్థులకు నచ్చక పోవటం వల్ల, జిల్లా కలెక్టరు ఉత్తర్వు మేరకు, శరణార్థికి ఇచ్చే డబ్బును 80 పైసల నుంచి 100 పైసలకు పెంచి, ప్రతి మనిషికీ ఇచ్చేవారు.

శరణార్థులు తిండి పదార్థాలు కొనుక్కోవడానికి శిబిరములో కొట్టు పెట్టించారు. శిబిరములో అన్ని వసతులు కల్పించారు. అప్పటికప్పుడు విద్యుద్దీపాలు, కొళాయిలు పెట్టించారు. ఇందుకు కారణము ప్రతి రోజూ కలెక్టరు శ్రీ విద్యాసాగర్ శిబిరానికి వెళ్లి కాందిశీకుల ఫిర్యాదులను వినటమే. శ్రీమతి లీలా విద్యాసాగర్ మహిళలను ప్రోత్సాహించి, ప్రత్యేకంగా పందాలు వగలాలు చేసి స్త్రీ పంక్షేమానికి తోడ్పడ్డారు.

రెండవ నౌకలో వచ్చిన కాందిశీకులకు అప్పుతాపురంలో భారీ అయిన బ్యారాకు భవనములో వసతి కల్పించారు. అయితే అక్కడ 400 మందికి మాత్రమే వసతి ఉంటే 100 మంది కాందిశీకులను తీసుకు వెళ్లి అక్కడ ఉంచారు.

ఈలోగా, మద్రాసు చేరిన కాందిశీకులకు పెద్దలకు ఒక్కొక్కరికి రు 2—50 పైసలు చొప్పున, పిన్నలకు ఒక్కొక్కరికి రు1—50 పైసల చొప్పున ఇస్తున్నారని, సర్వ సౌకర్యాలను ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్నదనీ వార్తలొచ్చాయి. ఈ విషయమై కలెక్టరు అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాశారు. కాని ఇంత వరకు ఫలితం శూన్యం. బహుశః కష్ట నష్టాలను అర్థం చేసుకునే, అనుభవం కల ఉద్యోగస్థులు కాందిశీకుల కష్ట నష్టాలను చూసేందుకు వచ్చి ఉంటే కాందిశీకుల ఆనందాన్ని కార్యక్రమం సురిగా "మానవత్వం"తో జరిగేది. "మన కు అధికారం ఉంది. ఆ దేశాలువా ఇలా" అనే పద్ధతిలో ఉద్యోగులు వ్యవహరిస్తే కాందిశీకులకు ఆదరణ లభించడము కష్టము. ఒక నెలకు పైగా శిబిరములో ఉంటున్న ఒక స్త్రీ తనకూ, ఏడెనిమిది ఏళ్లకు మించని వయస్సు కల తన 5 గురు పిల్లలకూ రెండు రోజుల నుంచి తిండి లేదనీ, డబ్బు ఇవ్వటము లేదనీ గొల్లున ఏడ్చింది. శిబిరానికి 10 మైళ్ల దూరంలోని కమ్మర కొలిమిలో తన భర్తకు ఉద్యోగమైందనీ, రోజుకు రు 3 కూలి అనీ, అయితే దూరభారం వల్ల పని చేయటం మానివేశాడనీ ఆ స్త్రీ చెప్పింది. వసతి దొరకలేదట. శిబిరములోనే భర్తా, తనూ, పిల్లలూ ఉంటున్నారు. అయితే వారికి భత్యం ఇవ్వటము మానేశార. అధికారులు వారిని శిబిరం నుండి బయటికి వెళి పొమ్మంటున్నారు. కానీ, ఆ కుటుంబానికి బయట వసతి లేదు స్వగ్రామంవెడితే అక్కడ వారి కేమీ లేదట. ఇటువంటి శరణార్థుల విషయంలో—జీవితంలో కష్ట నష్టాలు తెలిసిన, అధికారి చక్కటిపిల్లల ప్రాణాలయినా రక్షించటం అవసరమనే 'మానవత్వం కల అధికారులుంటే, కాందిశీకుల విషయంలో ప్రభుత్వము చేస్తున్న కృషి ఫలిస్తుంది. విద్యాసాగర్ గారి కృషి ఫలిస్తుంది.

భారత ప్రభుత్వము ఈ శరణార్థులకు బాధ్యతమ. ఇవ్వవచ్చు. మరేమైన చెయ్యవచ్చు శరణార్థులలో లోపిగ లుండవచ్చు. అయితే అధికారులు ఈ లోపాలని ఎత్తి చూపారు చేస్తే కృషికి అర్థమే లేదు.

"బాబూ, నేనూ నా 5 గురు పిల్లలూ రెండు రోజుల నుండి తిండిలేక పస్తుపోతున్నాము." అని ఏడ్చే నా తల్లికీ, అమె పిల్లలకూ తిండి, పిలూ ఇచ్చిన నాడే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాందిశీకులకు పునరావాసం కల్పించేందుకు చేసే ప్రయత్నాలు ఫలించాయని అనుకోవాలి. ఇలా జరగనట్లాయితే దిక్కుతగల అధికారులను శిబిర వ్యవహారాలను చూచే దుకు నియమించాలి.

మద్రాస్‌లో బియ్యం కొరత

మద్రాస్, సెప్టెంబర్ 22. మద్రాస్ నగరంలో ఏర్పడిన ఆహారంకొరత వారాంతములోగా తొలగగలదని ఆహారశాఖ మంత్రి శ్రీ మన్నాడియర్ చెప్పారు.

పంద టన్నుల నెల్లూరుబియ్యం తెప్పించడానికి ఏర్పాట్లు జరిగినట్లు రోజుకు 1100 బస్తాలచొప్పున రాగలదని ఆయనతెలియజేశారు. ఈ సరుకును 1062 చిల్లర దుకాణాలకు సరఫరా చేసేనిమిత్తము టోకు వర్తకులకు సరఫరాచేస్తారు.

కురగాయ పంట బాగావుందని కేంద్ర సహకారమార్కెటింగ్ సంఘం ద్వారా 31 వేల టన్నులు సేకరించనున్నట్లు శ్రీ మన్నాడియర్ చెప్పారు. ఇందులో సగము మద్రాస్ నగరానికి కేటాయించ దలచారు. మరల ఇందులో సగము టోకువర్తకులకు, సరోసగము చిల్లర వర్తకులకు పంపిణీ అవుతాయి.

ఉప్పుడు బియ్యం విషయంలో నిన్నాలకు ఇబ్బందిగా వుందనీ ముతకబియ్యం సరుకు తగినంత నిల్వలు వున్నాయనీ ఆహారశాఖ ఉద్యోగి ఒకరు తెలియజేశారు.

ఆంధ్ర కళామండలి నూతన కార్యవర్గం

మద్రాస్, సెప్టెం 21: ఆంధ్రకళామండలి రిజిస్టర్డు (దక్షిణ రైల్వే) సభ్యులు 18వ తేదీన సమావేశమై 1964—65 సంవత్సరానికి ఈ క్రింది వారిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు. సమావేశానికి శ్రీ సి. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

అధ్యక్షుడు: శ్రీ సి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు: శ్రీ ఆర్. జగన్నాథం, కార్యదర్శి: శ్రీ యు. నాగభూషణం, కోశాధికారి: శ్రీ జి. బాలగురువప్ప, ఆలిత సభ్యులు: శ్రీ వి. రాంమోహన్‌రావు, లైబ్రెరియనులు: శ్రీ యస్. రంగారావు, యం. వీరభద్రరావు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు వి. జెస్సీ ఎ. రామకృష్ణయ్య, ఎస్. ఎ రషిద్, ఎ. సీతారామారావు, వై. గోపాలకృష్ణారెడ్డి, యం. ఎస్. యస్. రాజు, పి. సత్యనారాయణ చెట్టి, జి. వేణుగోపాల్, పి. వెంకటేశ్వర్లు, ఎన్నూరప్ప. మహమ్మద్‌గౌరిల్.

శ్రీ జి. వేణుగోపాల్ వార్షిక నివేదికను సమర్పించారు. అధ్యక్షుడు శ్రీ సి. వెంకటేశ్వర్లు వందనసమర్పణ చేశారు.

మద్రాస్ శాసనసభ సమావేశం

మద్రాస్, సెప్టెంబరు 22 : మద్రాసు శాసనసభ అక్టోబరు 16 వ తేదీ ఉదయం 11 గంటలకు సమావేశమౌతుంది. ఈ సమావేశము వారం వ దిరోజులు జరుగవచ్చు. శాసనసమందిరి 19 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సమావేశ మౌతుంది.

హైద్రాబాద్ వార్తలు

జీవన మూల్య సూచి సంస్కరణ

ఎస్.వి. అయ్యర్ అధ్యక్షతను సంఘం ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 : జీవన మూల్య సూచికి మార్పులను సూచించే నిమిత్తము ప్రభుత్వము హైదరాబాద్‌లోని భారత ఆర్థిక వ్యవహారాల వ్యవస్థ డైరెక్టరు శ్రీ ఎస్. వి. అయ్యర్ అధ్యక్షతను ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం గణాంకశాస్త్ర అధిపతి శ్రీ కె. నాగభూషణం, ఐ. యల్. టి. డి. ప్రాంతీయ సిబ్బంది మేనేజరు శ్రీ ఆర్. రమానందరావు విద్యుచ్ఛక్తి కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్ ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

మధ్యాహ్న భోజన పథకంపై పునర్విమర్శ

వి. పి. రాఘవాచారి సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 22 :—శాసన పరిషత్‌లో వేసిన డిమాండ్లకు నాయకుడు శ్రీ వి. పి. రాఘవాచారి వేడు ఒక ప్రకటనలో కర్నూలుజిల్లా, మద్దికెరలో జరిగిన దుస్సంఘటనకు విచారం వెల్లడించారు,

"మద్దికెరలో అమాయకులైన 25 మంది పిల్లల మృతి వార్త విస్మయం, విచారం కలిగించింది. మధ్యాహ్నం పిల్లలకు సరఫరా చేస్తున్న ఆహారం, దాని ఎదల పిల్లల ఏవగింపు గూర్చి ఉపాధ్యాయులు ఫిర్యాదు చేస్తూనే వున్నారు. కాని ప్రభుత్వము ఖాతరు చేయలేదు. మద్దికెర "దుస్సంఘటన ఫలితముగా నైనా ప్రభుత్వం మాధ్యాహ్నిక భోజన పథకమును పునర్విమర్శ చేయగలదని ఆశిస్తున్నాము" అని రాఘవాచారి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా మహాసభలు

ఆహ్వానసంఘం ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెం 22: ఆంధ్రప్రదేశ్ మహిళా మహాసభల కార్యవర్గము సెప్టెంబరు 18 న శ్రీమతి రమణమ్మ చంద్రారెడ్డి అధ్యక్షతను సమావేశమై అక్టోబర్ 24 నుండి మూడు రోజులు మహాసభలు జరపాలని నిశ్చయించారు.

ఈ క్రింది వారితో ఆహ్వాన సంఘం ఏర్పాటు అయింది. గౌరవ అధ్యక్షురాలు: శ్రీమతి సి. రమణమ్మ చంద్రారెడ్డి, అధ్యక్షురాలు: శ్రీమతి కె. రాధమ్మ బ్రహ్మానంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి: శ్రీమతి లక్ష్మీ మాధవరెడ్డి, జాయింటు కార్యదర్శి: శ్రీమతి సూరమ్మ పారిక్, కోశాధికారి: శ్రీమతి సరోజా రామాచార్.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, సెప్టెంబరు 22 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మద్రాసు నుండి 27 వ తేదీ ఉదయం విజయవాడ చేరుకుంటారు. కారులో గుడివాడవెళ్లి మునిసిపల్ మార్కెట్‌ను, పురపాలకసంఘం రజతోత్సవాలను ప్రారంభించి గుంటూరు వెడతారు. మర్నాడు అక్కడపండి 30 వ తేదీన విజయవాడమీదుగా హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

పంచాయతీ రాజ్యమంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య 27 వ తేదీన జిల్లా ఉపాధ్యాయ మహాసభను ప్రారంభించడానికి నరసారావుపేట వెళ్లి మధ్యాహ్నానికి తిరిగివస్తారు.

పబ్లిక్ పర్యాటక మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 27 వ తేదీన విమానములో ఢిల్లీ వెడతారు. అక్కడనుండి 30 వ టోకియో వెడతారు.

నూజివీడు సమితి ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించాలి

—పంచాయతీ సమితి తీర్మానం

హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 22 : నూజివీడు పంచాయతీ సమితి ప్రాంతమును కరువు ప్రాంతముగా ప్రకటించి, కరువు పనులు కొనుగోలు రు. 1 లక్ష గ్రాంటు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నూజివీడు పంచాయతీ సర్వ సభ్య సమావేశము తీర్మానించింది.

ఈనెల 15 వ తేదీన జరిగిన యీ సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ అళ్ళ అప్పారావు అధ్యక్షత వహించారు.

తీర్మానములో యింకా ఇలా పేర్కొనబడినది: "నూజివీడు తాలూకాలో వర్షములే వరి నాట్లు పడక కైతులు, వ్యవసాయ కూలీలు భయపడుతున్నారు. 5 వేల ఎకరాలలో వేరుశనగపైరు వేయుటకుగాను, విత్తనములకొరకు యిచ్చిన గ్రాంటు గాక, మరొక లక్ష రూపాయలు ఋణము గా యివ్వవలసినదిగాను, యీ సమితి ప్రాంతములోని ప్రధాన కేంద్రములలో చౌక డిపోలను ఏర్పాటు చేయించవలసినదిగానుకోరుతున్నాము. ఈ తాలూకాలో సాంద్ర వ్యవసాయ పథకమును ఆమలుజరుపవలసిందిగాను, ప్రభుత్వమునకు వెల్లించవలసిన ఋణములను వచ్చే ఏడాది జూన్ 30 వ తేదీ లోగు వాయిదా వేయవలసినదిగాను, వాయిదా దాటిపోయిన ఋణాలపై తీసుకునే అపరాధపు వడ్డీని రద్దుచేయవలసినదిగాను ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

రైల్వే బుకింగ్ ఆఫీసులో దొంగతనం

మద్రాస్, సెప్టెంబరు 22 : నట్టవగలు జేపిన్‌బిడ్జి రైల్వేస్టేషన్ బుకింగ్ ఆఫీసు నుండి రు 1269 లతెల్సినోట్లను దొంగిలించినట్లు తెలిసింది. ఉదయం 11 గంటలకు ఒకేసుమాస్తా వున్నట్లు ఆయన టిక్కెట్లు ఇస్తూవుండగా ఎవరో ఒకవ్యక్తి ప్రవేశించి నోట్లకట్టను తీసుకొని వెళ్లినట్లు తెలిసింది. ఆ వ్యక్తిని పట్టుకొనుటకు యత్నించినప్పటికీ చిక్కలేదు. పోలీసుకుక్క 'డిక్ కుమార్'ను తీసుకొనివచ్చారు. నేరస్థుడు వదిలివెళ్లిన చొక్కా ఆధారముగా పోలీసులకు కొంత ఆచూకీ తెలిసి ఈ సందర్భమున ఇద్దరిని అరెస్టుచేశారు.

ఎం. డి., ఎం. ఎస్. ఫలితాలు

తిరుపతి, సెప్టెంబరు 23: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు 1964 ఆగస్టులో జరిపిన క్రింది పరీక్షలలో ఉత్తీర్ణులయినవారి నంబర్ల వివరము

ఎం. డి. (జనరల్ మెడిసిన్) 3 మరియు 6 మాత్రం.

ఎం. ఎస్. (జనరల్ సర్జరీ) 12 మరియు 19 మాత్రం.

డి. ఎల్. ఓ. పార్టు II 22 మాత్రం.

డి. జి. ఓ. 24 టు 26 మరియు 28.

డి. ఓ. 29 మరియు 30.

డి. పి. హెచ్. 32 మాత్రం.

పంచాయతీ సమితుల ఎన్నికల్లో "అక్రమాలు"

మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య అనుమానం: పాంతీయపంచాయతీసమ్మేళనప్రారంభోత్సవం

విశాఖపట్నం, సెప్టెం 22: ఇటీవల పంచాయతీ సమితులకు జరిగిన ఎన్నికలు సజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగలేదనీ, ఎన్నికలలో కొన్ని అక్రమ పద్ధతులను అనుసరించడం జరిగిందనీ తమ అనుమానమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అన్నారు.

శ్రీకాకుళం, విశాఖ, ఉభయగోదావరిజిల్లాల (పాంతీయ పంచాయతీ సమ్మేళనముకున గత సాయంత్రం ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఎన్నికలలో అక్రమ పద్ధతులనుగూర్చి, వాటిని నివారించుటకు తీసుకోవలసిన చర్యలను గూర్చి పంచాయతీ సమ్మేళనములలో ఆలోచించాలన్నారు.

విశాఖపట్నంజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సాగి సీతారామరాజు మంత్రికి, ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, సమితులు, పరిషత్‌ల అభివృద్ధికి ఎదురవుతున్న అవరోధాలను మంత్రి దృష్టికి, అధికారుల దృష్టికి తెచ్చారు. మైదాన ఇరిగేషన్ పనులపై పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు అజ్మాయిషీవల్ల ఆ పనుల నిర్వహణలో అవసరమైన ఆలస్యము జరుగుతున్నదనీ, విశాఖజిల్లాలో సగము ఏజెన్సీ ప్రాంతాలనీ, 10 వ వంతు జనాభా గిరిజనులనీ, ఏజెన్సీప్రాంతాలలో విద్యా సౌకర్యాలు కల్పించవలదే, ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకల సౌకర్యాలు కల్పించనిదే అభివృద్ధిని సాధించడం సాధ్యపడదనీ శ్రీ సాగి సీతారామరాజు చెప్పారు.

మంత్రి డా. లక్ష్మీనరసయ్య తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు: "ఇటీవల జరిగిన ఎన్నికల అనంతరం ప్రారంభమైన పంచాయతీ పరిపాలన రెండవదశ-దేశంలో ఆహారకొఱతకు కారణాలనుగూర్చి ఆలోచించేందుకు మంచి వాతావరణాన్ని, అవకాశాలను కల్పించింది. అధికోత్పత్తికి ప్రతి పంచాయతీ బాగా కృషిచేయవచ్చు.

దేశంలో ప్రజాస్వామ్యపు పునాదులు, పంచాయతీ రాజ్ స్థాయిలో అనుసరించే ప్రజాస్వామ్య పద్ధతులపైనే ఆధారపడివున్నవి. ఎన్నికల సమయంలో వచ్చిన వైరాలను, అభిప్రాయ భేదాలను విస్మరించి ప్రతిఒక్కరు అభివృద్ధికృషికి తోడ్పడాలి.

75% మంది వ్యవసాయము చేస్తున్నవారు వుండగా దేశంలో ఎందుకు యీ ఆహారము కొఱత? జనాభా పెరుగుదలను అదుపులో పెట్టి, ఆహారోత్పత్తిని పెంచడం అవసరము. ఉపాధ్యాయులను స్థానత్వ మధ్యకాలంలో బదిలీ చేయడాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. వారికి సరైన వాతావరణాన్ని కల్పించాలి.

పంచాయతీరాజ్ అధికారులు, అనధికారులు న్యాయంగా పరిపాలన వ్యవహారాలను నిర్వహించాలి. పంచాయతీరాజ్ అధికారులకు హెచ్చు వేతనపుస్కేళ్లు వుండేట్లు, చూసే విషయాన్ని ప్రభుత్వము పరిశీలిస్తున్నది."

పంచాయతీరాజశాఖ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ మాట్లాడుతూ, అధికారులు, అనధికారులు పరస్పర సహకార సమన్వయా లుండాలనీ, ఆలవుండటము అధికోత్పత్తి సాధనకు దోహద మవుతుందని అన్నారు.

ఖరీఫ్ పంటకు ధరలు

వచ్చేనెల 16 లోగా ప్రభుత్వంచే ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 22 ఖరీ సంవత్సరపు ఏర్పాటులు అధరంగా ఖరీఫ్ పంటకుగాను వివిధ స్థాయిలలో ఆహార ధాన్యాల ధరలను అక్టోబరు 15 వ తేదీలోగా ప్రభుత్వం ప్రకటిస్తుంది.

ఢిల్లీలో ధరల పెరుగుదల విషయమై శ్రీ సవలీ ప్రభాకర్ లోక్‌సభలో అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమాధానం చెబుతూ ఈ సంగతి తెల్పారు.

ధరలు పెరిగినమాట, ఇంకా పెరుగుతున్నమాట వాస్తవమేనని శ్రీసుబ్రహ్మణ్యం అంగీకరించారు. ధరలు నిర్ణయించే బాధ్యతలు రాష్ట్రములకు విడిచిపెట్టే విధానం ఫలప్రదం కాలేదనీ, అందువల్ల మరికొన్ని ఇతర చర్యలు తీసుకోవలసి ఉన్నదనీ అయన అన్నారు. ఆ చర్యలు ఏమిటో ఈ దశలో ప్రకటించజాలమని చెప్పారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్, బిహారులు, బీహార్‌కు ఆహార ధాన్యాల సరఫరా విషయమై మరొక స్వల్ప వ్యవధి ప్రశ్నవేశారు.

ఆంధ్రనుండి బియ్యం రవాణాపై నిర్బంధాలు

బెంగుళూరు, సెప్టెంబరు 13 : ఆంధ్ర నుండి, ధరలు నిర్ణయించబడని బియ్యం రవాణాపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అదనపు కారణమైన నిర్బంధాలు విధించబడనీ, కనుక బెంగుళూరులో ఆహారసరిస్థితి క్లిష్టంగా తయారౌతుందనీ స్థానిక ఆహారధాన్యాల వర్తకుల ప్రతినిధులు మొన్న ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

25 వేల క్వింటాల్స్ ఆంధ్ర బియ్యము మాత్రము ఉన్నాయనీ, యీ బియ్యము కొద్ది రోజులకు మాత్రము సరిపోతవనీ ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు ఆంధ్రలో బియ్యము దొరకడము లేదనీ, క్రిష్ణరాజపురంలోని కేంద్ర గిడ్డంగులో నిల్వవుంచిన గోధుమలు కూడ అయిపోయినవనీ, గనుక ఆంధ్ర ప్రాంతము నుండి బెంగుళూరుకు సత్వరంగా బియ్యం రవాణా అయ్యేట్టు చూడేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

క్రీడారంగం

మోహన్ బగన్, ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ పోటీలు

కలకత్తా, సెప్టెంబర్ 22 : నేడీక్కడ జరిగిన ఐ. ఎఫ్. ఏ షీల్డ్ (ఫుట్‌బాల్) టోర్నమెంటు ఫైనలులో మోహన్ బగన్, ఈస్ట్‌బెంగాల్ సమ ఉజ్జీ అయినవి. రెండు జట్లు చెరి ఒకగోలు చేసినవి.

ద్వితీయార్థాంతంలోనే రెండు గోలులూ సాధించబడినవి.

తిరిగి ఫైనలు పోటీ సెప్టెంబర్ 24 వ తేదీన జరుగుతుంది.

పోటీ ప్రారంభమైన మీదట కుంభవృష్టి కురిసింది. రెండుజట్లు వారూ కొంత మొరటుగా ఆడినందున ఉభయపక్ష ఆటగాళ్ళను రిఫరీ హెచ్చరించవలసివచ్చింది కూడ.

ఆట అంతటిలోకీ మోహన్‌బగన్ రక్షణ శ్రేణిలోనివారి దృఢత, ఈస్ట్ బెంగాల్ కెప్టెన్,

పార్టీ అభిమతానికి "తల వంచాను"

ప్రధాని శాస్త్రికి ఒరిస్సా ముఖ్యమంత్రి మిశ్రా లేఖ: పార్టీ నిర్ణయంపై అతుల్యఘోష్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:- ఒరిస్సా శాసనసభా కాంగ్రెసు పార్టీ తమను ఏ పరిస్థితులలో పార్టీ నాయకత్వాన్ని ఇకమీదట కూడా వహించవలసిందనికోరిందీ వివరిస్తూ శ్రీ బిరేన్ మిశ్రా ప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రికి ఒకలేఖవ్రాశారని తెలియవచ్చింది.

వాయకత్వంనుంచి తప్పుకోవాలని తాము పట్టుబట్టామనీ, అయినప్పటికీ పార్టీ నిర్ణయంధృష్ట్యా, దాని అభిమతానికి తల వంచటం సముచితమని భావించామనీ ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. శ్రీ మిశ్రా ప్రధాన మంత్రి "ఆశీస్సులు" కోరారనికూడా తెలియవచ్చింది.

శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశానికి ఏ. ఐ. సి. సి. తరఫున పరిశీలకుడిగా హాజరైన శ్రీఅతుల్యఘోష్, గతరాత్రి కలకత్తాలో ప్రధానమంత్రిని కలుసుకొని ఒరిస్సాలో "తలవని తలంపుగా కలిగిన పరిణామాలను వివరించారు. శ్రీ ఘోష్, శ్రీ శాస్త్రితో సుదీర్ఘమైన సమాలోచనలు జరిపారు.

ఒరిస్సా పరిణామాలపై ఒక నిర్ణయానికి వచ్చేలోగా ప్రధానమంత్రి, కాంగ్రెసు అధ్యక్షునితోను, అధిష్ఠానవర్గంలోని ఇతర సభ్యులతోనూ మంతనాలు జరుపుతారు.

శాసనసభలో ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబర్ 21: నాయకత్వానికి తాము ఇచ్చిన రాజీనామా అంగీకరించరాదంటూ శాసనసభా కాంగ్రెసుపార్టీ చేసిన నిర్ణయానికి "తలవంచా"మనీ, అందువల్ల ఇకమీదటకూడా శాసనసభాపార్టీకి తామే నాయకులుగా ఉండగలమనీ, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిశ్రా నేడు శాసనసభలో ప్రకటించారు.

శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని శ్రీ మిశ్రా నిర్ణయించుకున్న దరిమిలా 11 రోజులపాటు వాయిదాపడిన శాసనసభ నేడు తిరిగి సమావేశమైన సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు.

మరిస్థితులు మారినందువల్ల సభా కార్యక్రమాలు మామూలు ప్రకారం కొనసాగవచ్చునని శ్రీ మిశ్రా సభవారికి తెల్పారు.

సభానాయకుడు రాజీనామా చేయాలని నిర్ణయించు కున్నందువల్ల, సభా కార్యక్రమాలు మామూలుప్రకారం కొనసాగే వీలు లేదని పేర్కొంటూ, ఉపసభాపతి శ్రీ లోకనాథ్ మిశ్రా సెప్టెంబరు 10 వ తేదీన సభను వాయిదా వేయటంలో గల ఔచిత్యాన్ని శంకిస్తూ, ఇంతకుముందు ప్రశ్నోత్తరాల సమయంలోనూ, అతరువాతకూడా ప్రతిపక్ష సభ్యులు వరుసగా అధిక్షేపణలు తెల్పారు.

ప్రతిపక్షంతో సంప్రదించకుండా సభను వాయిదా వేసేందుకు కూడా వారు అధిక్షేపణ తెల్పారు.

సభా కార్యక్రమంతో సంబంధంలేని ఈ అధిక్షేపణలను అనుమతించడానికి ఉప సభాపతి నిరాకరించటంతో సభలో సుమారు 35 నిమిషాలసేపు గందరగోళం జరిగింది.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయ్యాక ప్రతిపక్షం కోరికపై ముఖ్యమంత్రి ఒక ప్రకటనచేశారు.

ఏ పరిస్థితులలో సభను వాయిదావేయవలసిందని సెప్టెంబర్ 10 వ తేదీన ఉప సభాపతి తాము కోరింది ముఖ్యమంత్రి ఈ ప్రకటనలో వివరించారు. శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు తమను అనుమతిమ్మా పార్లమెంటరీ బోర్డు నిర్ణయించిన అనంతరం పార్టీకూడా ఆ నిర్ణయం పరిశీలించి, ఆ పదవులనుంచి తప్పుకునేందుకు తమను అనుమతించాలని పార్టీ కార్యదర్శికి తాము వ్రాశామని తెల్పారు.

పార్టీ కార్యదర్శికి తాము రాజీనామాపత్రం పంపి ఉండటం దృష్ట్యా, సెప్టెంబరు 10వ తేదీన సభ తిరిగి సమావేశమైనప్పుడు సభా నాయకుడుగా వ్యవహరించటం సాధ్యంకాదు కనుక, 21 వ తేదీ ఉదయంవరకూ సభను వాయిదా వేయవలసిందని 9 వ తేదీ రాత్రి సభాపతిని కోరామనికూడా ఆయన చెప్పారు. ఉప సభాపతి ఇందుకు అంగీకరించారు.

ఈలోగా శాసనసభా కాంగ్రెసుపార్టీ సెప్టెంబరు 18 వ తేదీన సమావేశమై చేసిన నిర్ణయం అందరికీ తెలిసిందేనని, ఆ నిర్ణయాన్ని అనుసరించి, సభానాయకుడుగా తాము తిరిగి వచ్చామనీ ఆయన వివరించారు.

హక్కుల తీర్మానాలకు అనుమతి నిరాకరణ

ముఖ్యమంత్రి శ్రీ బిరెన్ మిశ్రా, సభలోని ఎనిమిదిమంది సభ్యులు, ఎన్నికల చీఫ్ కమిషనర్‌లకు వ్యతిరేకంగా శాసనసభలో వచ్చిన 4 హక్కుల తీర్మానాలను అనుమతిచేందుకు ఉప సభాపతి శ్రీ లోకనాథ్ మిశ్రా నిరాకరించారు.

ఉపసభాపతిపై విశ్వాసరాహిత్య తీర్మానం

ఉపసభాపతి శ్రీ లోకనాథ్ మిశ్రాపట్ల అవిశ్వాసాన్ని మూటగట్టుతూ ప్రతిపక్షం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించేందుకు నేడు శాసనసభలో అనుమతి లభించింది. తీర్మానంపై చెంటనే చర్చ ప్రారంభమైంది.

ఈ తీర్మానాన్ని శ్రీయుతులు ఆర్. ఎస్. సింగ్ (స్వతంత్రపార్టీ), పి. కె. దాస్ (ఎస్. ఎస్. పి. వాయకుడు), గంగాధర్ పైక్రే (కమ్యూనిస్టు వాయకుడు), నిత్యానంద మొహపాత్ర (స్వతంత్రసభ్యుడు) సమష్టిగా ప్రతిపాదించారు.

చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

భారత్‌కు బ్రిటన్ రక్షణ పరపతి

4.7 మిలియన్ పౌనులు; వచ్చే నాల్గు ఏళ్లలో

లండన్, సెప్టెంబర్ 22: వచ్చే నాల్గు సంవత్సరాలలో విదేశీద్రవ్యపు లోటులేకుండా రక్షణ అవసరాలను తీర్చుకునే విధంగా బ్రిటన్ భారత్‌కు 4.7 మిలియన్ పౌనులు ప్రత్యేక "రక్షణ పరపతి"ని సమకూర్చటానికి నిర్ణయించినట్లు బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖవారు ప్రకటించారు.

ఈ మొత్తం "లీండర్" ప్రైగేట్ల నిర్మాణానికి ముఖ్యంగా వినియోగింపబడుతుంది.

పోతే బొంబాయిదగ్గర 'మజగావ్' డాక్‌ల విస్తరణకుఅభివృద్ధికిమొత్తం13.6మిలియన్ పౌనులదాకా విదేశీద్రవ్యం అవసరమౌతుంది.

ఈ ప్రాజెక్టు 10 సంవత్సరాలలో పూర్తి అవుతుంది.

ఈ ప్రాజెక్టుకు అవసరమైతే ఇంకా ఎక్కువ సహాయం చేయడానికి గూడా బ్రిటన్ సిద్ధపడుతున్నది.

ఖాదిస్టోర్స్‌లో నిధి గల్లంతు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: గత రెండేళ్లలో ఖాదీ గ్రామ పరిశ్రమల స్టోర్స్‌లో 70,000 రూపాయల వరకు దుర్వినియోగం చెయ్యబడినట్లు ప్రభుత్వానికి తెలియవచ్చిందని నేడు లోక్‌సభలో న్యాయ, సాంఘిక భద్రతల రక్షణమంత్రి శ్రీ ఏ. సి. శేన్ తెలియజేశారు.

ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు ఒకప్రశ్నకు జవాబిస్తూ ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్, వేతనాలపై రెండు సివిల్ కేసులు తెల్పిందని, ఒక కేసు డిక్రీ అయిందని అన్నారు.

"కమిషన్ వారు పోలీసులను 22 ఫిర్యాదులు దాఖలుచేశారు, మూడు క్రిమినల్ కేసులలో వేతనాలను శిక్షించారు. ఒక కేసులో ఒకరికి వాలుగేళ్ళ కఠినశిక్ష విధించారు. అని కూడా ఆయన తెలియజేశారు.

పాకిస్తాన్‌తో విభేదాలపై భుట్టోతో స్వరణ్‌సింగ్ చర్చ

పాక్ ఆహ్వానం: చైనాపై రాజ్యసభలో విమర్శలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: పాకిస్తాన్ సందర్శించవలసిందని కోరుతూ పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టోనుంచి తనకొక ఆహ్వానం చేరినట్లు విదేశవ్యవహారాలశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న రాజ్యసభలో వెల్లడించారు.

శ్రీ నెహ్రూ నిర్యాణానంతరం భారత్ పట్ల ఎల్లెడలా సానుభూతి కనపడ్డానా పాకిస్తాన్ పత్రికలు తరిగి భారత్‌పై వ్యతిరేక ప్రచార దుమారం లేవుతున్నవని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు, పాకిస్తాన్‌లోని కొందరు పెద్దలు భారత్‌ను రెచ్చగొట్టే ప్రకటనలు, స్నేహరాహిత్య ప్రకటనలు చేసినారన్నారు.

"పాకిస్తాన్‌తో సఖ్యత మన అభిలాష. గౌరవప్రదమైన పరిష్కార సాధనకు పాకిస్తాన్‌తో చర్చలు సాగిస్తూ వుంటాము. శ్రీ భుట్టోతో భారత్-పాకిస్తాన్ సమస్యలన్నింటినీ మొత్తంగా చర్చించవలెనని అనుకొంటున్నాను" అనికూడా శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

పత్రికలలో వరుసగా వం ప్రతింపులు జరిగినమీదట స్వరణ్‌సింగ్ పాకిస్తాన్ సందర్శన తేదీ నిర్ణయంకాగలదని తెలుస్తున్నది.

శాస్త్రి-అయూబ్ సంభాషణలు

భారత ప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అవతికాలంలోనే సమావేశం కాగలరనే ఆశాభావాన్ని శ్రీ స్వరణ్‌సింగ్ వ్యక్తంచేశారు.

అయితే వారిమధ్య ఏ చర్చలైనా ఉత్తమ వాతావరణంలో జరుగగలవన్నారు. భారత్ పాక్ ప్రభుత్వాలకు విధూతంలేకుండా చర్చలు జరుగవలెనన్నారు.

చైనా సమస్య

చైనాగురించి ప్రస్తావించి పెకింగ్ మొండి వైఖరి ప్రదర్శిస్తున్నదని, భారత్ చైనా మధ్య వ్యవహారాలలో ప్రతిష్టంభన ఆలానే వున్నదని అన్నారు.

పరోక్షక ప్రతిపదికపై చైనాతో సంబంధాలకు భారత్ సమ్మతిస్తున్నదని అయితే చైనా కొలంబో మహాసభ రాజ్యాల ప్రతిపాదన మన సమ్మతియ్యడానికి, నిరాకరించడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు.

శ్రీలంక భారతీయుల సమస్య

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలోనైన, దానివల్ల భారత ప్రభుత్వ వైఖరిలోనైన రాజ్యసభలో ఒక ప్రతిపాదనను వివేదిస్తూ శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ లంకలో తాజాపరిణామ సంప్రతింపులు గురించి ప్రస్తావించారు. శ్రీలంక భారతీయుల సమస్యలో అనేక విషయాలు మిళితమై వున్నవని, అటునా శ్రీలంక ప్రభుత్వంతో చర్చలు జరిపినమీదట పరిస్థితి కొంత ఆశాజనకంగాకన్పించిందన్నారు. అనతికాలంలోనే గౌరవప్రద పరిష్కారం సంభవమవి అశిస్తున్నానన్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్ భారత వైదేశికనీతిని సింహావలోకనం చేశారు.

సమస్తరాజ్యాలతో స్నేహవృద్ధికి కృషి, సంబంధ పద్ధతి, శాంతియుత సహజీవనం, పొరుగురాజ్యాలతో సంబంధాలను పటిష్టపరచుకోడానికి ప్రత్యేక కృషి, పరప్రాంత ప్రజల దాస్యవిముక్తి-ఇవే భారత వైదేశిక నీతి ముఖ్యలక్ష్యాలన్నారు. విశ్వరాజ్యసమితి సభ్యత్వ దేశంగా ఆ సంస్థను భారత్ బలపరుస్తుందన్నారు.

ఈ విధానాన్వనుసరించే తానిటీవల నాలుగు పొరుగు రాజ్యాలను సందర్శించానన్నారు.

రష్యా సహాయం

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు రష్యా మనస్వాత మిత్రదం గురించి శ్రీ స్వరణ్ సింగ్ ప్రస్తావించినమీదట చైనానుంచి ప్రమాదం పీర్చడివున్న తరుణంలో భారత్‌కు రష్యా నైతిక, సన్నుసహాయమిచ్చిందన్నారు. భారత్ సార్వభౌమాధికారాన్ని మాస్కో బలపరచి కాశ్మీర్ విషయంలో మద్దతు, పలికిందని చెప్పగా సభ్యులు హర్షధ్వనాలు చేశారు.

భారత అభివృద్ధి పథకాలకు వ్యక్తిగతంగా చూపినట్లయితే అందరికంటె అమెరికాయే అధికసహాయం చేసిందని చెప్పినప్పుడుకూడా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

భారత్ పరిశ్రమాభివృద్ధికి బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, జపాన్ తదితర దేశాలుకూడా సహాయపడినవన్నారు.

బర్మాతో వ్యవహారం

బర్మానుంచి వెళ్ళిపోతున్న భారతీయుల విషయంలో బర్మా ప్రభుత్వం ముసుపటికంటె సానుభూతి చూపుతున్నదనే అభిప్రాయాన్ని కేంద్రమంత్రి వ్యక్తంచేశారు,

శాంతి, శాంతియుత సహజీవనం, సంబంధ విధానాలనే భారత్ ఇకముందు కూడా అనుసరించగలదని శ్రీస్వరణ్‌సింగ్ చేసిన ప్రకటనకు సభమంచి ఎక్కువ ఆమోదం కనపడ్డింది.

మలేసియావల్ల భారతప్రభుత్వ విధానం మారవలెనని శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు) కోరగా కామన్‌వెల్త్ ప్రధానుల మహాసభ ప్రకటన వలితంగా కామన్‌వెల్త్‌నుంచి భారత్ వైదొలగాలని శ్రీ మల్లా గోవింద రెడ్డి కోరారు. చైనానుంచి దక్షిణంలోనైనా రాగల దాడిని ఎదుర్కొనడానికి భారత్ సమాయత్తమై వుండాలని శ్రీ జి. ఎస్. పాఠక్ (కాంగ్రెస్-ఉత్తరప్రదేశ్) వ్రాక్రుచ్చారు.

చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షను అరికట్టడానికి అమెరికా రష్యాలతోపాటు శాంతిప్రియరాజ్యాల్నీ ఐక్యసంఘటనగా ఏర్పడాలని శ్రీ పి. జి. వాజ్‌పాయ్ (జనసంఘం ఉత్తరప్రదేశ్) సూచించారు.

సంబంధరాజ్యాల మహాసభలో బర్మా భారతీయుల సమస్యగురించి శ్రీ స్వరణ్ సింగ్ ప్రస్తావించాలని శ్రీ పి. డి. మణి (స్వతంత్రుడు-మధ్యప్రదేశ్) కోరారు.

పిల్లలకు లాంగ్‌క్లాత్

బిన్నీవారి నూవా మన్నికకు అందానికి డిజైను కావింపబడినది. స్కూలు యూనిఫారములకు సాధారణంగా స్లాక్‌ల వలె ఇంట్లో ధరించడానికి నూవా గిట్టంగా ఉండి వెల తక్కువగా ఉండి బాగా మన్నుతుంది. రక రకాల లేత ముదర, మధ్య రంగులలోను తెలుపులోను లభిస్తుంది.

బిన్నీవారి నూవా

బి బెంగళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగళూరు-23
బిన్నీ & కంపెనీ లిమిటెడ్, మద్రాసువారి అంగ సంస్థ
IWT/BN.N/2645

ఈ సంవత్సరమున మంచి రేడియో

Air Ambassador



నోబుల్ మోడల్ 644 A

డబుల్ స్పీకర్‌తో A 6 వాల్వులు
5 బాండ్ Hi-Fi
ఎక్స్‌టైజ్ సుంకముతోసహా ప్రాంతీయ పన్నులు అదనంగా, ఎసి & ట్రాన్సిస్టర్లు అనేక మోడల్స్‌లలో కలవు.

వెల రు. 328/-

వివరములకు వ్రాయండి:

AMRITSAR RADIO CO.
62, నజఫ్‌గర్ రోడ్, న్యూఢిల్లీ-15

సల్ఫేట్ ఆఫ్ పొటాష్

స్టాకులు సిద్ధముగా నున్నవి. వెంటనే సప్లయి చేయబడును.
మద్రాసు ఎఫ్. ఓ. ఆర్/ఎఫ్. ఓ. ఎల్. టన్ను 1 కి ధర రు. 365/-
టిపిఎస్ ఎ. ఎస్. టి. 2% అదనముగా చెల్లించవలెను. ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు పండించే ప్రాంతములందలి రిజిస్టర్డ్ పర్టిలైజర్ డిస్ట్రిబ్యూటర్లు తమ ఆర్డర్లను తమ ప్రధానాధికార్ల ద్వారా పంపవచ్చును. ఆర్డరుతో పూర్తి సొమ్ము చెల్లించవలెను.

ఇండియన్ పొటాష్ సప్లయి ఏజెన్సీ లిమి॥
పోస్టు బాక్సు నెం. 14
8/9, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1.
ఫోన్: 29301 తంతి: "POTINDIA"

మీకు
బెంగాల్ కెమికల్స్
"కాంథర్‌డైన్"
హెరాయిల్
ఒత్తుగా, మెత్తగా, నల్లగా, అందమైన వెంట్రుకలకై కావలసియున్నది

బెంగాల్ కెమికల్
కలకత్తా * బాంబే * కాన్పూరు

భూమి అభివృద్ధికి మూడు పథకాలు

వ్యవసాయ రీఫైనాన్స్ కార్పొరేషను ఆమోదించినట్టు భిదే వెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 21: ఆంధ్రప్రదేశ్‌లో భూమిని వశం చేసుకుని, అభివృద్ధిపరచే మూడు పథకాలను, ఒరిస్సాలో కొబ్బరితోటల అభివృద్ధికి సంబంధించిన ఒక పథకాన్ని వ్యవసాయ రీఫైనాన్స్ కార్పొరేషను తాను పనిచేయటం ప్రారంభించిన మొదటి ఏడాదిలో ఆమోదించింది. ఈపథకాలకయ్యే మొత్తం ఖర్చు రు 637.50 లక్షలు.

ఈ కార్పొరేషను నేడు బొంబాయిలో తొలి వార్షిక సర్వసమావేశాన్ని జరిపినప్పుడు కార్పొరేషను అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. భిదే ఈ విషయాలను తెలియచేశారు. వ్యవసాయాభివృద్ధికి ఉన్న విస్తృతావకాశాలను, వ్యవసాయోత్పత్తికి యిస్తున్న ప్రాధాన్యతను దృష్టిలోపెట్టుకుని చూస్తే రాష్ట్రప్రభుత్వాలు తమ పథకాలను సమర్పించటంలో చూపుతున్న ధోరణి ప్రోత్సాహకరంగా లేదని ఆయన తెల్పారు.

మొదటి ఏడాది కార్పొరేషను నాలుగు పథకాలను మాత్రమే ఆమోదించవలసి రావటం విచారకరమని ఆయన అన్నారు. ఇటువంటి పథకాలన్నిటినీ తయారుచేయటానికి, పరిశీలించటానికి ప్రత్యేక సంస్థలను నెలకొల్పాలని ఆయన రాష్ట్రప్రభుత్వాలకు సూచించారు.

మైసూరు మంత్రి వర్గంపై ఆరోపణలు

డా॥ రావు పేరు చేర్చే యోచన

షిమోగా, సెప్టెంబరు 23: మైసూరు మంత్రివర్గముపై చేయబడిన ఆరోపణలను గూర్చి వ్యాయవిచారణ జరపించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. నిజ్జ, యునైటెడ్ సోషలిస్టు శాసనసభ్యులు శ్రీ గోపాలగౌడ, శ్రీ ఎస్. ఎం. కృష్ణ పునరుద్ఘాటించారు.

గత ఆదివారంరాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ, ప్రతిపక్షం వారు రాష్ట్రపతికి సమర్పించే ఆరోపణా పత్రంలో కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు పేరుకూడా చేర్చబడుతుందని పై ముగ్గురు నాయకులు చెప్పారు.

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్‌వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్‌లో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లయిసరో ఫాస్ఫేట్‌లు గలవు...అవి మీ కుటుంబమును దారుఢ్యముగా, సరదాగా, ఆరోగ్యముగా నుంచును. ఇంట్లో ఫోస్‌ఫోమిన్‌తో, అలసట, ఆయాసము ఇంక ఎంతమాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి విచ్చును, ఆకలిని అధికము చేయును. సహనశక్తిని పెంపొందించును, మరియు శరీరముయొక్క నిరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబములో అంతా ఫోస్‌ఫోమిన్‌తో ఆరోగ్యమును పొందుదురు — అది అకుపచ్చ పండు రుచిగల విటమిన్ టానిక్.

SQUIBB A century of experience builds faith SARABHAI CHEMICALS
Shilpi SC 43A Tel

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ భా॥ పదవ బ॥ తదియ 1964 సం॥ సెప్టెంబర్ 24 గురువారం గు॥ తదియ సా. 6-2; అశ్విని సా. 4-42; వర్జ్యం ప. 12-54 ల 2-25 కు; వర్జ్యం రా. 1-46 ల 3-16 కు.

బ॥ చవితి సెప్టెంబర్ 25 శుక్రవారం శు॥ చవితి ప. 3-57; పరణి ప. 3-21; వర్జ్యం రా. 2 39 ల 4-9 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
వరవర యుత్సాహము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ భాద్రపద బ॥ తదియ
గురువారం

చిక్కు సమస్య

ఒరిస్సా కాంగ్రెస్ వ్యవహారాలలో ఇటీవల సంభవించిన విచిత్ర పరిణామాలవల్ల, కాంగ్రెస్‌అధిష్ఠానవర్గం ఎన్నడూ ఎరుగని ఒక విపరీతమైన సందిగ్ధావస్థలో పడింది. కాంగ్రెస్ క్షేమాన్ని పరిపాలనా ప్రతిష్ఠను దృష్టిలో పెట్టుకుని ఎంతో చాకచక్యంగా ఈసమస్యను పరిష్కరించకపోతే ఒక్క ఒరిస్సాలోనే గాదు దేశంలో ఇతరత్రాకూడా తీవ్రఫలితాలకు దారితీయవచ్చు.

రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి బిరేన్ మిత్రా రాజీనామాను అంగీకరించ నిరాకరించడము, ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని అర్థిస్తూ తీర్మానించడము, ఆ తీర్మానానికి బద్ధుడై పదవిలో ఉండటానికి శ్రీ మిత్రా నిశ్చయించుకోవడం-ఒరిస్సాలో ఇప్పుడేర్పడ్డ ఈ పరిస్థితికి ముఖ్య కారణం.

కొంతకాలంగా ఒరిస్సాలో బిరేన్ మిత్రా ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వస్తూ ఉన్న సంగతి అందరికీ తెలిసినదే. వీటిలో కొన్ని చాలా తీవ్రమైన ఆరోపణలుగా ఉండటం, ఇవి యథార్థాలని రూపడానికి మిత్రాకు ఆప్తుడైన బిజూపట్నాయక్ ప్రసంగాలనే ఋజువుగా పలువురు ఉదాహరించడంకూడా తెలిసినదే. ఇది ఇలా ఉండగా ఇటీవల రాష్ట్రంలో 62 మంది ప్రముఖులు-వీరిలో 22 మంది ఎం. ఎల్. ఏ. లు-మిత్రా ప్రభుత్వంపై ఆరోపణల జాబితా తయారుచేసి, వాటినిగురించి దర్యాప్తు చేయించవలసిందిగా రాష్ట్రపతికి విజ్ఞాపన సమర్పించడం కూడా జరిగింది. ఇంకా ఉపేక్షించినట్లయితే, రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రతిష్ఠ దెబ్బతిని, పరిపాలనా వాతావరణం కలుషితమై పోగల ప్రమాదం ఉన్నదనే ఉద్దేశ్యంతో మిత్రాపై ఈ ఆరోపణల దర్యాప్తు కేంద్ర ప్రభుత్వం ఉపక్రమించింది. కేంద్రానికిచెందిన పోలీసు అధికార్లు దర్యాప్తు జరుపుతున్నట్లు దేశీయాంగమంత్రి నందా, ప్రధానమంత్రి లాల్‌బహదూర్ చెప్పారు. ఆరోపణలుయాథార్థ్యం ఇంకా స్థూలంగానైనా ఋజువు కాలేదంటే అది వేరే విషయం. ఈ లోపున తన ప్రభుత్వంపై రేగిన దుమారం; అందువల్ల కలుగనున్న ఫలితాలు గ్రహించబట్టే, శ్రీ మిత్రా ఒరిస్సా శాసనసభపై విద్యార్థుల దాడి సంఘటనను పురస్కరించుకొని అందుకు ప్రాయశ్చిత్తార్థంగా ముఖ్యమంత్రిపదవికి రాజీనామా ఇవ్వడానికి సిద్ధపడి అధిష్ఠానవర్గం అనుమతికోరారు. ప్రస్తుత పరిస్థితిలో ఆయన పదవినుండి తొలగడం మంచిదని వెంటనే అధిష్ఠానవర్గం మిత్రాకు అనుమతి ఇచ్చి, నూతననాయకుని ఎన్నికకు ముహూర్తం నిశ్చయించింది. బిజూపట్నాయక్ ప్రభృతులు నాయకునిగా మరొకరిని పెట్టాలని ప్రయత్నించినప్పటికీ కూడా ఈలోపున ఏం జరిగిందో ఏమో, పార్టీ 18వ తేదీన సమావేశమై, మిత్రా రాజీనామా నిర్ణయాన్ని నిరాకరించి, ఆయనే ఆ పదవిలో ఉండాలని కోరుతూ తీర్మానించింది; అంతటితో ఆగక, రాజీనామా ఇవ్వడానికి అనుమతించినందుకు అధిష్ఠానవర్గాన్ని నిరసించింది. ఇది ఒకవిధంగా అధిష్ఠానవర్గం ఊహించని పరిణామం; ఇంతకన్నా ఆశ్చర్యకరమైనది తన చెనుకటి నిర్ణయాన్ని మార్చుకుని, పదవిలో కొనసాగాలని మిత్రా నిశ్చయించుకోవడం.

శ్రీ మిత్రా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వదలచి నప్పటికీ, పార్టీలో బలం శంకించి ఆపనిచేస్తున్నారని ఎవరూ అనుకోలేదు; అవసరమైతే, తనే ఉండాలని పార్టీచే తీర్మానం చేయించగల శక్తి ఆయనకు లేకపోలేదని అందరికీ తెలుసు. పైపెచ్చు ఆయన రాజీనామా ఇవ్వాలని ఎవరూ కోరలేదు, ఒత్తిడి పెట్టలేదు. అటువంటప్పుడు పదవినుండి వైదొలగదలచానని ఆయన చెప్పినప్పుడు, స్వతః తనకు పదవిలో ఉండటం ఉష్టం లేకపోబట్టే ఆ పనికి సంకల్పించారని ఇందులో పార్టీ యిష్టానిష్టాలతో నిమిత్తం లేదని అనుకోవడం సహజం. కాని ఇప్పుడు పార్టీ తీర్మానం ఆధారంగా పదవిలో కొనసాగాలని మిత్రా నిశ్చయించుకోవడంవల్ల, యిదివరలో ఆయన రాజీనామా సంకల్పం ఒట్టిదనీ,, పార్టీచే రాజీనామాను తిరస్కరింపచేసినట్లయితే, ఉత్తరోత్తరా ఎవరూ తనను రాజీనామా ఇవ్వాలని కోరే ఆస్కారంలేకుండా ఈ ఎత్తు వన్నారని అనుమానించడానికి అవకాశం కిల్పించారు.

ఈ పరిస్థితిలో, అధిష్ఠానవర్గం పార్టీ తీర్మానాన్ని గౌరవించి మిత్రానుపదవిలో ఉండనిస్తే, ఇతరరాష్ట్రాలలో ఆరోపణలకు గురిఅయ్యే ముఖ్యమంత్రులకు ఇది ఒక వరవడి అయి, ప్రతివారు పార్టీలచే తీర్మానాలు చేయించుకుని పదవిలో స్థిరపడే సంప్రదాయం ఏర్పడుతుంది. ఇక ఒరిస్సాలో ప్రభుత్వంపై ఆరోపణల దుమారం పెచ్చురేగి పరిస్థితి మరింత గందరగోళ మవుతుంది. మరోవైపు శాసనసభ పార్టీ తీర్మానాన్ని త్రోసిరాజని మిత్రాను బలవంతంగా దింపడానికి ప్రయత్నిస్తే, ప్రజాస్వామిక సూత్రాలను, రాష్ట్ర స్వపరిపాలనాధికార ప్రతిపత్తిని భంగపరచిన ట్లవుతుంది. ఇది చాలా చిక్కు సమస్య. ఇటు కేంద్ర ప్రభుత్వం, ఒరిస్సా ప్రభుత్వము అటు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు, శాసనసభ పార్టీ అన్యోన్యం సహకరించి విశాలదృష్టితో వ్యవహరించినప్పుడుగాని ఇది పరిష్కారం కాదు. ఏమైనాఆరోపణల నిజానిజాలుతేల్చడానికి ఏది అవసరమయితే అది చేయడానికి వెనుకాడరాదు. ఇక్కడ వ్యక్తులను ప్రధానంగా ఎంచకుండా వ్యవహరించాలి. అలా అయినప్పుడే కాంగ్రెస్ ప్రతిష్ఠ నిలబడి, పరిపాలనాస్థాయి పెరుగుతుంది.

కాశ్మీర్ వ్యవహారంపై కేంద్రమంత్రుల చర్చలు

బక్షీ అరెస్టుపై ఢిల్లీలో ఆశ్చర్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి మంత్రిమండలిలోని తన సహచరులను అవ్యవధికంగా పిలిపించి వారితో కాశ్మీర్ పరిస్థితిగూర్చి మూజువాటిగా చర్చలుజరిపారు. ఈ సందర్భంలో ఈ వ్యవహారంపై ఎటువంటి నిర్ణయము జరిగినటు లేదు. బక్షీప్రభృతుల అరెస్టును గురించి ఇంకా కొంతసమాచారం కోసం కేంద్రనాయకులు నిరీక్షిస్తున్నారు.

కాశ్మీర్‌లో బక్షీ ప్రభృతుల అరెస్టు ఇక్కడ దాదాపు అన్ని పార్టీలవారిని ఆశ్చర్యంలో ముంచివేసింది. ఒక్క కమ్యూనిస్టుపార్టీ మాత్రం అరెస్టుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీనగర్ నుంచి వస్తున్న వార్తలనుబట్టి అక్కడ పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నాయని, తెలిసినవారు ఎవ్వరూ ఈ అరెస్టుల పట్ల ఆశ్చర్యాన్ని ప్రకటించడంలేదని తెలుస్తున్నది.

పోలీ ఈ అరెస్టుల సంగతిని గూర్చి ప్రధానికి, దేశీయాంగమంత్రికి ఖుద్దున్ విన్నవించుకోడానికి కాశ్మీర్ హోం మంత్రి శ్రీ డి. పి. ధర్ రేపు ఢిల్లీకి వస్తున్నారు.

అబ్దుల్లా విమర్శ

ఇది ఇట్లా ఉండగా బక్షీ, అతని అనుచరుల అరెస్టు గూర్చి షేక్ అబ్దుల్లా శ్రీనగర్‌లో ఒక ప్రకటన చేశారు. శాసనసభ జరుగుతూ ఉండగా ఈ అరెస్టులు జరగడం 'సదాచారం' కాదన్నారు. ఇంకా ఇట్లా అన్నారు: ఈ అరెస్టులో రెండు విషయాలు ఇమిడిఉన్నాయి. ఒకటి జాతీయ మహాసభకు, ఆ మహాసభ ప్రభుత్వానికి సంబంధించింది. దానిపై నా అభిప్రాయం ఏమిటో చెప్పడం అవసరం.

"రెండో విషయం గురించి నేను మవునం వహింపలేను. ఇప్పుడు కాశ్మీర్ మహాసభ సమావేశం అవుతున్నది. అది పరిణామ ప్రాతినిధ్యం కల్గింది కాదనుకోండి, అయినా అది ప్రారంభం అయ్యాక కావడంతో బక్షీ, అతని అనుచరులు అరెస్టు చేయబడినారు. శాసనసభ జరుగుతుండగా, ఆ సభ తాలూకు సభ్యులను అరెస్టు చేయడం మంచి పద్ధతి కాదు. దురదృష్టవశాత్తూ ఈ దురాచారం కాశ్మీర్‌లో 1953 ఆగస్టు 9 నుంచీ చాలాసార్లు అనుసరింపబడుతూ వస్తున్నది."

అలీజహీర్ వ్యాఖ్యానం

యు. పి. న్యాయమంత్రి శ్రీ అలీ జహీర్ లక్నోలో అరెస్టులను గూర్చి వ్యాఖ్యానించారు. ఇటువంటి తీవ్రమైన చర్యకు కాశ్మీర్ ప్రభుత్వం దిగడం దురదృష్టకర మన్నారు.

యు. పి. విధానసభ సభ్యుడు డా. ఫరీదీ, నికీ అరెస్టును హర్షించారు.

సాదిక్ ప్రకటనలో వివరాలు

బక్షీ ప్రభృతుల అరెస్టు విషయమై రాజ్యసభలో ప్రధాని శ్రీ శాస్త్రి చదివి విన్పించిన కాశ్మీర్ ప్రధాని ప్రకటన ఈవిధంగా ఉంది: "ఇటవల కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొన్ని అవినీతికేసులను గురించి క్రిమినల్ కేసులను గురించి పరిశోధన చేస్తున్నారు. ఈ కేసులతో బక్షీ గులాం మహమ్మదుకు సంబంధం ఉన్నట్లు అనుమానం ఉంది. వీటికి సంబంధించిన పరిశోధన సరిగా కొనసాగకుండా చెయ్యాలని బక్షీ గులాం మొహమ్మదు ఈ సందర్భంగా ఒక పద్ధతిలో ప్రవర్తించడం మొదలుపెట్టారు. దానినిబట్టి ఆయన, ఆయన అనుచరులు రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లేందుకు వీలుకల్గించే పరిస్థితులను సృష్టించడానికి తీవ్ర ప్రయత్నాలకు దిగుతున్నట్లు స్పష్టంగా తేలిపోయింది.

"రాష్ట్రంలో అభివృద్ధిసాధన నిమిత్తం అయిన కార్యక్రమాల సాధ్యతకు శక్తివంచన లేకుండా సర్వప్రయత్నాలను సమన్వయపరచి వ్యవహరించవలసి ఉన్న సందర్భంలో ఇటువంటి ప్రయత్నాలవల్ల మామూలు ప్రజాజీవితంలో ఘోర పరిణామాలు సంభవించడమే గాక రాష్ట్ర ప్రజల క్షేమం తీవ్ర పరిణామాలకు లోనుకాగల పరిస్థితి కూడా ఏర్పడగల ప్రమాదం ఉంది. ఆ కారణం చేత ప్రభుత్వం ఈరకమైన సంఘ వ్యతిరేక కార్యకలాపాలను ప్రజలయొక్క విస్తృత మైన యోగక్షేమాలను ఎంచి అదిమివేయదలచుకుంది.

"పైన పేర్కొన్న కారణాలను పురస్కరించుకొని రాష్ట్రప్రభుత్వం బక్షీ గులాం మొహమ్మద్‌ను, మరో అరుగురిని దేశ నిబంధనలక్రింద నిర్బంధంలో పెట్టింది. తనకు అంతగా ఇష్టంలేకపోయినా, పైన పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ఈపని చేయక తప్పలేదు."

చైనాకు 30 లక్షల సేన

పెకింగ్ నాయకుని వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: ఆగ్నేయాసియాలో యుద్ధం అంత చెరువుకాదని చైనా ప్రభుత్వానికి చెందిన ఒక అగ్రనాయకుడు చెప్పారు.

ఒక ఆస్ట్రియన్ విలేఖరితో జరిపిన గోష్ఠిలో ఈ ప్రముఖుడు తమకు 30 లక్షల సైన్యం ఉన్నట్లు, ప్రపంచంలో ఇంత సైన్యం మరేదేశానికి లేనట్లు వెల్లడించారు. ఈయన, చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై గానీ, లేదా విదేశాంగమంత్రి చెన్‌యీ గానీ అయిఉంటారని అభిజ్ఞవర్గాలవారు గుర్తించారు.

సమస్యల పరిష్కారానికి యుద్ధం ఒక సాధనంగా చైనా భావించటంలేదనీ, ఆగ్నేయాసియాలో తమకు దురాక్రమణ తలంపులు ఎంతమాత్రం లేవనీ గూడా ఆయన తెలిపారు. భారతదేశంమీద దురాక్రమణ జరిపి భారత భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించిన విషయాన్ని ఆయన విస్మరించారని పరిశీలకులు భావిస్తున్నారు.

పెకింగ్‌ను శాంతి కాముక దేశంగా చిత్రించడానికి యత్నించటంలో ఈ ఉద్ఘాటన యత్నిపో యన ప్రజలను ఉద్దేశించి చేయబడ్డట్లు వీరు సూచిస్తున్నారు.

దేశీయరంగంలో ఎదుర్కొంటున్న సైన్యాలను గూడా ఆయన అంగీకరించారు.

రాష్ట్రంలో పొగాకు పంట వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 21: రాష్ట్రంలో 1963—64 లో మొత్తం 4,14,900 ఎకరాలలో పొగాకు పండించబడిం [illegible] రు 412500 ఎకరాలలోనే పండించారు. గత జదేండ్లకు సగటుచూస్తే 3,75,500 ఎకరాలు.

ఈఏడాది విశాఖ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, నెల్లూరు, మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, కరీంనగరం జిల్లాలలో అధికపు ప్రాంతంలో పండించబడింది. మిగతా జిల్లాలలో తగ్గింది. అన్ని జిల్లాలలోను పంట పరిస్థితి తృప్తికరంగానే ఉన్నట్లు తెలుస్తున్నది.

మొత్తం ఈ ఏడాదిలో సుమారు 1,49,900 టన్నుల పొగాకు ఉత్పత్తి కాగలదని అంచనా చేశారు. నిరుడు ఇది 1,47,900 టన్నులు. గత పదేండ్లకు సగటు 1,25,00 టన్నులు.

బీగంపేట విమానాశ్రయం అభివృద్ధి

లోక్‌సభలో మంత్రి కనుంగో ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: బీగంపేట విమానాశ్రయాన్ని కారవెల్ విమానాలు దిగేందుకు వీలుగా అభివృద్ధి పరచిన తరువాత ఢిల్లీ-మద్రాసు కారవెల్ విమానాలను హైదరాబాదు మీదుగా నడిపేందుకు ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ పథకం తయారు చేసుకున్నది.

ఇందునిమిత్తం ఆ విమానాశ్రయాన్ని వచ్చేసంవత్సరం సగడినడిచేలా అభివృద్ధి పరచటం జరుగుతుందని పౌర విమానయాన శాఖమంత్రి శ్రీ ఎన్. కనుంగో ఈవేళ లోక్‌సభలో తెల్పారు.

బెంగుళూరు, న్యూఢిల్లీలమధ్య, మద్రాసు మీదుగా ప్రయాణంచేసేవారిని, హైదరాబాదు మీదుగా ప్రయాణంచేసేవారినద్ద పస్తుతం వసూలుచేస్తున్న ఛార్జీకే ప్రయాణంచేసేందుకు అక్టోబరు 1 వ తేదీనుంచి అనుమతించాలని ఎయిర్‌లైన్స్‌సంస్థ సంకల్పించిందని శ్రీ కనుంగో వెల్లడించారు. దీనివల్ల ప్రయాణీకులసంఖ్య అధికమవుతుందన్నారు. అంతే కాక బెంగుళూరు — ఢిల్లీ ప్రయాణీకులను మద్రాసుమీదుగా మళ్లించినట్లయితే, ఢిల్లీ—హైదరాబాదుమార్గంలోనూ, హైదరాబాద్—బెంగుళూరు మార్గంలోనూ రాపోకలు పెరుగుతాయన్నారు.

ఢిల్లీ—మద్రాసులమధ్య కారవెల్లీ విమానయాన పథకాలను రద్దుచేయాలన్న ప్రతిపాదనలేదని శ్రీ కనుంగో తెలియజేశారు.

దక్షిణాది ఆహార మంత్రుల సమావేశం

26 న మద్రాస్‌లో చర్చలు

మద్రాస్, సెప్టెంబరు 22: దక్షిణ రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశము సెప్టెంబరు 26 న మొదట్లో అనుకున్నట్లు హైదరాబాద్‌లోగాక మద్రాసులో జరుగగలదని తెలుస్తోంది.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఏర్పాటుచేసిన ఈ సమావేశములో అత్యవసర పదార్థాలకు, ధాన్యానికి ధరలు నిర్ణయించుటగూర్చి చర్చిస్తారు. ఈ సమావేశములో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం కూడా పాల్గొంటారని తెలుస్తోంది.

న్యూఢిల్లీ, సెప్టెం 22: కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి స్వరూపాన్ని పునర్వ్యవస్థీకరించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్‌సభలో న్యాయశాఖ, సాంఘిక భద్రతాశాఖల మంత్రి శ్రీ వి. కె సేన్ వెల్లడి చేశారు.

మద్దికెర ఉదంతంపై లోక్‌సభలో ప్రస్తావన

దర్యాప్తు పూర్తయ్యేవరకు తొందరకూడదని చాగ్లా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: మద్దికెర మధ్యాహ్నిక భోజనాలు తిని 25 మంది బడిపిల్లలు మరణించిన విషాద సంఘటనవల్ల తను సంతాపాన్ని వెలిబుచ్చుతూ విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, దర్యాప్తులు పూర్తయ్యేంతవరకు వారి మృతికి అసలు కారణాన్ని గూర్చి సభ్యులు తమ స్వంత నిర్ధారణలను బైటపెట్టరాదని లోక్‌సభలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ యశపాల్‌సింగ్ (స్వ. పా.) ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తూ సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించగా జవాబు యిస్తూ శ్రీ చాగ్లా, కేంద్రం ఆంధ్ర ప్రభుత్వం 'కేర్' కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు వివరాలను తెలుసుకుంటున్నదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 'కేర్' సంస్థను నూస్తున్న అధికార్ల దర్యాప్తు జరిపే నిమిత్తం మద్దికెర గ్రామానికి వెళ్ళారన్నారు.

ప్రారంభంలో సభాపతి శ్రీ హుకుంసింగ్ మరణించిన పిల్లలయొక్క తల్లిదండ్రులకు సభవారి సానుభూతి సంతాపాలను అందచేయవలసిందిగా శ్రీ చాగ్లాను కోరారు. ఇది 'విషాదకరమైన సంఘటన' అని యావత్తు దేశాన్ని ఈ ఘోరసంఘటన కలచివేస్తున్నదని సభాపతి అన్నారు.

మాధ్యాహ్నిక భోజనాలకు సంబంధించిన 'కేర్' కార్యక్రమం వివిధ రాష్ట్రాలలో ఆంధ్ర, కేరళ, మద్రాసు, రాజస్థాన్, మైసూరు, పంజాబు రాష్ట్రాలలో అమలు జరుగుతున్నదని ఈ రాష్ట్రాలన్నిటిలో 'కేర్' కార్యాలయానికి ఒక అధికారి చొప్పున ఉన్నారని శ్రీ చాగ్లా తెల్పారు.

కొంతకాలం క్రితం మద్రాసురాష్ట్రంలో కూడా ఇటువంటి సంఘటన ఒకటి జరిగిందని, దర్యాప్తులు చేసినవెనుక ఆ పిల్లల మృతికి కారణం వంటలో లోపమని, 'కేర్' సంస్థ సరఫరా చేసిన పదార్థాలలో దోషంలేదని తెలిసిందని ఆయన తెలియచేశారు.

మద్దికెర సంఘటనగూర్చి మరికొంత సమాచారం తెలియగానే దానిని సభకు తెలియచేస్తానని శ్రీ చాగ్లా వాగ్దానం చేశారు. అప్పటివరకు సభ్యుని తీర్మానాన్ని లేవి ఉంచలేమని సభాపతి చెప్పారు.

వియత్నామ్ విషమస్థితి

(నిన్నటి తరువాయి)

శ్రీ డేవిడ్ రీన్

ఉత్తర వియత్నామ్ రష్యా చైనాల వాగ్యుద్ధంలో ఎలాగ వ్యవహరించినా ఒక్క విషయంలో మాత్రం కొట్టవచ్చినట్టు స్పష్టపడుతున్నది. ఉత్తర వియత్నామ్‌లో నియంతృత్వప్రభుత్వం తీవ్రంగా సుస్థిరంగా పాతుకుపోయింది. హోచిమిన్ తమ గ్రంథంలో ఉత్తర వియత్నామ్‌లో భూ సంస్కరణల ఉద్యమం తీవ్రంగా అమలు జరిగిన తీరు కళ్లకు కట్టినట్లభివర్ణించారు. చీనినబట్టిచూస్తే వియంత్నల్వం స్థిరపడిపోయినతీరు స్పష్టపడుతుంది. 1949—50 ప్రాంతంలోనే చైనా కమ్యూనిస్టు కార్యకర్తలు ఉత్తర వియత్నాంలకి ప్రవేశించారు. అప్పుడ వియత్నామ్ నాయకులు ఉపయోగించిన సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయతా నినాదాలు క్రమక్రమంగా తీవ్రవాది కమ్యూనిస్టులు జమీందారీ వ్యతిరేక నినాదాలుగా మారిపోయాయి. డియన్‌బాన్‌ఫ్యూ ఉద్యమానికి పూర్వమే 1953లో ఉత్తర వియత్నామ్‌లో చైనా పన్నుల విధానం అమలులో పెట్టారు. 'అపాయకారులయిన అభివృద్ధి నిరోధకుల' సందర్భిని హతమార్చి వేశారు. 1956 నాటికి భూ సంస్కరణల ఉద్యమంతోబాటు అభిప్రాయాల సంస్కరణోద్యమంకూడా పూర్తిగా పరిసమాప్తమయింది. వాటిని చైనాలో 1949—51 సంవత్సరాలలో జరిగిన ఒరవడిలోనే అమలు చేశారు. దానిలో మొత్తం ఉత్తర వియత్నామ్‌లో సూటికి నాలుగోవంతు జనాభా, అంటే 5 లక్షల మందిని హతమార్చి వేశారు. దారుణనుయు: హింసాకాండప్రాణ, సిద్ధాంతాల మారిపోతద్వారా పాత నియంతృత్వ పద్ధతి ప్రకారం కొద్దిమందిని, అసంఖ్యాక ప్రజలను ఏ విధంగా తమ గుప్పిట్లలో పెట్టుకోడానికి వీలవుతుందో హెచ్చవాన్‌వాన్‌ఫీ పుస్తకం పరిశీలిస్తే బోధపడుతుంది. కాని భూ సంస్కరణోద్యమాలవల్ల సైనికులలో ప్రభుత్వం యెడల అభిమానం దెబ్బతిన్నది. అంతేకాక లనేకమయిన రైతు తిరుగుబాటులను నిర్దాక్షిణ్యంగా అణచివేయవలసివచ్చింది. ఆ తరువాత తప్పులదిద్దుబాటు ప్రారంభమైనది. లువాంగ్‌ఫిన్‌సు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవినుండి తొలగించివేశారు. అయితే తరువాత తరవాత ఆయన తిరిగి తమ అధికారం చాలావరకు స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ వియత్నామ్‌కి ఈ హెచ్చరిక అప్పుడే కనులకు కట్టినట్టు స్పష్టంగా కనబడింది.

సమగ్ర యాజమాన్యం

పెకింగ్— మాస్కోల వివాద వ్యవహారము భూ సంస్కరణోద్యమాల త్వరిత పురోగతి, వియ కాంగ్ గెరిల్లాల యుద్ధం ప్రారంభం చాలాన్న నిర్ణయము — బహుశా ఇది 1959లో జరిగిన కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ సమావేశంలో జరిగి ఉండవచ్చును.— అన్నీ ఒకదానొంటితో దృఢంగా సంబంధించినవని శ్రీ హానీ తమ గ్రంథంలో తెలియజేస్తున్నారు. లబ్ధప్రతిష్ఠులు 1954 లో అమెరికా పెద్దయెత్తున కలగజేసుకోగల దని శ్రీ ఒబ్లెన్ హెచ్చరించారు. 17వ అధ్యాయంలోని ప్రకారం వియత్నామ్ విభజన వల్ల ఉత్తర వియత్నామ్ అనుకున్న దానికన్న తక్కువ భూ భాగమే దక్కింది. కొత్త పరిహారచట్టం ప్రకారం ఎక్కువగా పరిసరాలలో ప్రాంతాన్ని దక్షిణ వియత్నాం కిందికి వచ్చివేశాయి. ఆ పైన ఉత్తర వియత్నాంలో కాటకం భయం ఒకటి పట్టుకుంది. అదే ప్రారంభమయితే ఉత్తర వియత్నాం ప్రభుత్వం నేలమట్టంగా కూలిపోతుంది. ఈ అన్ని కారణాలు ఆలోచిస్తే ఉత్తర వియత్నామ్ చైనా వైపు మొగ్గదానికిగల ముఖ్య కారణం బోధపడుతుంది. కనుకనే ఉత్తర వియత్నామ్ దక్షిణ వియత్నాని జయించి దాని ఆహార సంపత్తి అంతా స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నది. పాథెట్ లావ్, కంబోడియా కమ్యూనిస్టులు మొట్టమొదటినించి సర్వదా హోచిమిన్ ఆధ్వర్యంలోనే పనిచేస్తున్నారు. మొత్తం ఇండోచైనా అంతాపూర్తిగా తమ గుప్పిట్లో పెట్టుకోవాలని హోచిమిన్ ప్రయత్నిస్తున్నట్టు దొరికిన కొన్ని రహస్య పత్రాలనుబట్టి స్పష్టపడుతున్నదని శ్రీ హానీ వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాగే 1960 డిసెంబరులో ఏర్పాటుచేసిన 'దక్షిణ వియత్నామ్ విమోచక జాతీయ సమితి' కూడా ఉత్తర వియత్నామ్ కమ్యూనిస్టుపార్టీ సమగ్రమహాయోగానికి నిస్తున్నది. దాని లక్ష్యం చాలా స్పష్టమయింది. అది జనరల్ గియప్ రచించిన గెరిల్లాల నిర్వహణల గ్రంథంలో కనపడుతుంది. ప్రజా యుద్ధ ప్రజా సైన్యాలతో లోడ్డాటుతో దేశంలో అంతటా సమగ్ర ప్రజాస్వామ్య విప్లవం తీసుకురావడమే దాని పరమ లక్ష్యం.

శ్రీ బెర్‌ట్రాండ్ రస్సెల్ ఇటీవల టైమ్స్ పత్రికలో ఒక లేఖ వ్రాస్తూ దానిలో దక్షిణ వియత్నామ్ విమోచక జాతీయ పక్షానికి హెనాయ్ ప్రభుత్వానికి సంబంధంలేదని వ్రాసిన విషయం రసవంత అశ్చర్యం కలిగిస్తున్నది. ఈ విధమైన ప్రకటన కమ్యూనిస్టులుకూడా చెయ్యరు! 1962 జూలైలో లావోస్ తటస్థత్వాన్ని గురించి ఒప్పందం జరిగిన తరవాత ఉత్తర వియత్నాం ప్రభుత్వ ప్రముఖ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరుల ఎదుట ప్రసంగిస్తూ దక్షిణ వియత్నామ్‌లో వియత్‌కాంగ్ గెరిల్లాలను కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం రహస్య సభ్యులు కొందరు నడిపిస్తున్నారని అన్నారు.

ఇక ఈ గెరిల్లాల పోరాటం దక్షిణ వియత్నామ్ జనావేశానికి ఎటువంటి యాతన కలిగిస్తున్నదో పరిశీలించడం చాలాఅవసరం. ఈ విషయాలన్నీ శ్రీ వార్నర్ తమ గ్రంథంలో విపులంగా అభివర్ణించారు. ఈ గొరిల్లా పద్ధతులు నమూనాలో ప్రారంభించారు. వాటిని జనరల్ గియప్ కొంతవరకు మార్చారు. ఆ విధంగా ప్రజల నందరిని సమాయత్తపరచడంవలన ఎంతెంతటి సామ్రాజ్యవాద శక్తులనయినా ఆణగించివేయవచ్చునని మావ్ గెరిల్లా సూత్రాలు పేర్కొంటున్నాయి. 5 సంవత్సరాలనుంచి జరుగుతున్న ఈ గొరిల్లా పోరాటం దక్షిణ వియత్నాం నైతిక రాజకీయ సైనిక శక్తులపై గట్టి దెబ్బ కొట్టింది. గొరిల్లాలు స్థావరాల తరువాత స్థావరాలు ఏర్పాటుచేసి క్రమక్రమంగా దక్షిణ వియత్నాం ప్రాంతాలలో కొన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాలన్నీ శ్రీ వార్నర్ తమ గ్రంథంలో కళ్లకి కట్టినట్లుగా వర్ణించారు. ఇదే విధంగా ఎమ్ ప్రభుత్వం ఆత్మ విమోచన క్రమంకూడా ఆయన చక్కగా వివరించారు. ఎమ్ ప్రభుత్వాధినేత విషాదాంత వ్యక్తిగా మారిపోయారు. ఆయన చిట్టచివరి కన్‌ఫ్యూషియన్ వేదాంతి. ఆయన్ని తొలగించడంవల్ల ఏర్పడిన ఫలితాలింకా ముముందు స్పష్టపడగలవు.

తటస్థీకరణ ఫలితాలు

బహుశః సైగాన్ ప్రభుత్వం పూర్తిగా పడిపోయే తరుణం సమీపించవచ్చునని వూహించవచ్చును. దానిలో ఉత్తర వియత్నాంలో ఏర్పాటుచేసిన జాతీయ పక్షాల లక్ష్యాన్ని చక్కగా నెరవేరగలవు. దక్షిణ వియత్నామ్ తటస్థీకరణంవల్ల ఏర్పడబోయే ఫలితాలు శ్రీ హానీ తమ గ్రంథంలో ఈ విధంగా పేర్కొన్నారు.

'అప్పుడు ఉత్తర వియత్నామ్ దక్షిణ వియత్నామ్‌ను లోబరుచుకోవటం తథ్యం. ఆ పైన అమెరికా సైన్యాలను ఉపసంహరించాలి. వీటో రక్షణ వ్యవస్థ బలారూపంలో వాటిని తిరిగి పంపించడానికి వీలుండదు. లావోస్, దక్షిణ వియత్నామ్‌కు, కంబోడియాలతో ఒక తటస్థ మండలం ఏర్పాటుచెయ్యడం జరగవచ్చును. ఆపైన క్రమంగా థాయ్‌లాండ్, బర్మాలను రెండింటిని ఈ తటస్థ మండలంలో చేర్చవచ్చును. ఈ విధమైన ఏర్పాటువల్ల కమ్యూనిస్టులను ఎదుర్కొని పోరాడుగలిగిన అమెరికా సైన్యాలను అక్కడినించి ఉపసంహరించి వెయ్యడం జరుగుతుంది. ఆ తరువాత కమ్యూనిస్టు దేశాలు వాటిని క్రమక్రమంగా కబళించివెయ్యగలవు.'

ప్రధాన కర్తవ్యం

ఈ విధమైన దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ పతనానికి ఒక్కటే మార్గాంతరమున్నది. ఈ పతనానికి వ్యతిరేకంగా అమెరికా ప్రభుత్వ

విజయవాడ గృహదహనాలకేసు :

అచ్చమ్మకు కమ్యూనిస్టుపార్టితో సంబంధం వుండనడం అబద్ధం

ముద్దాయి పోతరాజు వాఙ్మూలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బందరు, సెప్టెంబర్. 21: విజయవాడ సెషన్సు కోర్టు గృహదహనాల కేసు నేడు స్పెషల్ మజిస్ట్రేట్ కెదిని కోర్టులో ఏడవ రోజు విచారణ కొనసాగింది.

ఈ రోజు ముద్దాయిల వాఙ్మూలాలను వ్యాఖ్యానిస్తూ శ్రీ సి.పి. ఆనందని తీసికొన్నారు.

మొదటి ఇద్దరు ముద్దాయిలు దస్కుమ్ పోతరాజు తన స్టేట్‌మెంటులో ఇలా పేర్కొన్నాడు. "నేను 10—15 ఏళ్ళుగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా పని చేస్తున్నాను. మొదటి సాక్షి కొత్తపల్లి రామనారాయణను ఇక్కడ ఈ కోర్టులోనే తప్ప మరెక్కడా ఎప్పుడూ చూడలేదు. ఎన్నికలలో గాని, పార్టీ కార్యకలాపాలలో గాని నూర్యనారాయణ ఏనాడూ పాల్గొనలేదు. తాను కమ్యూనిస్టు పార్టీ అభిమానిని సాక్షి చెప్పినదానిలో సత్యం లేదు. అది సర్వాబద్ధం. నేను శాసన సభ్యునికావడం వల్ల బెజవాడలో చాలా మందికి తెలిసి ఉంటాను. నేను చిట్టి నగర్‌లో ఉంటున్నాను. రెండవ ముద్దాయి రామచంద్రరాజు టేనర్ పేటలో కాపురం, చిట్టి నగర్‌లో కాదు. 3, 4 ముద్దాయిలు టేనర్‌పేటలోనే ఉంటున్నట్లు సాక్షి చెప్పినది నిజమే.

గత 25 ఏళ్ళుగాను, 10—15 సంవత్సరాలుగా నేను కార్యదర్శిగా పని చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఒకటిగానే ఉంది. అదే నాయకత్వం— క్రింద—నా కార్య దర్శిత్వం క్రింద అదే పార్టీ కార్యాలయంలో పార్టీ తన కార్యక్రమాలను కొనసాగిస్తూ ఉంది. నేను, రామచంద్రరాజు పార్టీ కార్యకర్తలం. 3, 4, 5 ముద్దాయిలు పార్టీ సభ్యులు కారు. వారికి పార్టీతో సంబంధాలేలేదు.

"5 వ ముద్దాయి శీలం అచ్చమ్మ ఎక్కడ కాపురం ఉంటున్నదో నాకు తెలియదు. సుమారు 10—12 ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీతో సంబంధం ఉన్నదనడం సర్వాబద్ధం.

"1952 55 లో నేను జనరల్ ఎన్నికలలో పోటి చేసిన మాట వాస్తవమే. 1946 నుంచి ప్రతి ఎన్నికలోనూ పోటి చేస్తున్నాను. నా కొరకు శ్రీ సూర్యనారాయణ పని చేశాడన్నమాట అబద్ధం. 1957 లో నేను పార్లమెంటుకు 62 లో అసెంబ్లీకి పోటి చేసినమాట నిజమే. కాని సూర్యనారాయణ నా కొరకు ఎప్పుడూ పని చేయలేదు.

"రెండవ ముద్దాయి, మునిసిపల్ ఎన్నికలలో పోటి చేసినమాట నిజమే. ఆయన కోసం సూర్యనారాయణ పని చేశాడని చెప్పిన దానిలో నిజం లేదు.

"మూడవ ముద్దాయి పి. వాగేశ్వరరావు మునిసిపల్ వార్డు ప్లానింగ్ కమిటీ పని చేస్తున్నాడనేది యదార్థమే. 4 వ ముద్దాయి బజాక్ మునిసిపాలిటీలో ఫిట్టర్‌గా పని చేయడం నాకు తెలుసు. సూర్యనారాయణ, అచ్చమ్మ వీరు నా పార్టీకి పని చేశారనడం అబద్ధం.

"శీలంధ్ర ప్రెస్ రాష్ట్ర కమిటీ ఆఫీసులోనిది. నాకు—విజయవాడ పట్టణ కమిటీ—ఆ ప్రెస్‌కు సంబంధించిన ఏ విధంగానూ సంబంధం లేదు. ఆ ప్రెస్‌కు పీపుల్స్ డే అని ఇప్పించి నా మీద సూర్యనారాయణ చెప్పినదానిలో నిజంలేదు. శీలంధ్ర ప్రెస్ దాని మేనేజ్‌మెంట్ వేరుగా ఉన్నాయి.

"నేనంటే సాక్షి సూర్యనారాయణకు గౌరవం అన్న విషయం తెలియదు. ఆయనకు ఎలాగ కమ్యూనిస్టు పార్టీతో సంబంధం లేదు. కమ్యూనిస్టులు దౌర్జన్యవాదులని చెప్పడం ఆ పార్టీపై దుష్ప్రచారం చేయడం మాత్రమే. పార్టీలో చీలికలను గురించి అతను చెప్పినదంతా అభూతకల్పన.

జూన్ 11 వ తేదీ సాయంకాలం అచ్చమ్మను సూర్యనారాయణ రిక్షాలో తీసుకు వచ్చాడన్నమాట అబద్ధం. సీతన్నపేటలో యువజన సంఘం కార్యాలయాన్ని ఈ సంఘానికు దాదాపు రెండు నెలలుగా నేనుగాని, నా కార్యకర్తలుగాని ఇంటగోడ పడిపోవడం వల్ల ఖాళీ చేయబడిందని నాకు తెలుసు. అక్కడ నేనూ, తక్కిన ముఖ్యులమూ సమావేశం కాలేదు. నేను పార్టీ మిత్రవాదులపై కక్ష తీర్చుకోవడం వారి ఇళ్ళు తగలబెట్టడానికి సాక్షి చెప్పిన దానిలో సత్యం ఎంతమాత్రం లేదు. పార్టీ ప్రాణాధారం కలుగుటకు తన్ని ఇయంలో ఈ విషయం మరెవరికీ తెలియదని సూర్యనారాయణ చెప్పడం నేను ఎరుగను. నేను ప్రాణాధారం గాని, భయంగాని కల్పించే చర్యలు ఎన్నడూ చేయలేదు. సూర్యనారాయణ రాజమండ్రి ప్రయాణం విషయం నాకు తెలియదు. అచ్చమ్మ కాలు 5 నిళ్ళక్రితం విరిగిపోయిందన్న సంగతి కూడ తెలియదు.

"రెండవ సాక్షి కొసరాజు బాపిసీడు జూన్ 11 సాయంకాలం యువజన సంఘం ఆఫీసు వద్ద నా కనబడడం అబద్ధం.

నాకు ఇంటిపేళ్ళు ఇటి సమీపంలో 12 వ తేదీ ఉదయం 5 గంటల ప్రాంతంలో ముద్దాయిలు కీరం అచ్చమ్మ చుట్టుపక్కలవారు ఏమంటున్నట్లు చెప్పిన విషయాలు తాను వర్తి రోడ్డుపై ముగ్గురు వ్యక్తులను పరుగెత్తుతున్నవారిని చూడడం నాకు తెలియదు. పిల్ల చన్నయ్య సాక్ష్యంలో చెప్పినవి కూడ తెలియవు. అలాసాక్షి జడ్జీకి చెప్పిన సంగతులు నాకు తెలియవు.

"8 వ సాక్షి చిలకపాటి పూర్ణచంద్రరావు జూన్ 12 తేదీన 5 గం. లకు ఎస్. ఎస్. ఇ. 36 లారీలో ఆకిరిపల్లి వెడుతూ కాలి క్రాసింగ్‌వద్ద గేటు వేసి ఉన్నందున ఆగాడని తెలియదు. అక్కడ వచ్చు చూశాడని చెప్పినది అబద్ధం. నేనూ సైకిళ్లపై ఆ గేట్ వద్దనుంచి నెళ్లిపోయానని చెప్పడం అబద్ధం. పూర్ణచంద్రరావు మంటలను మాడడం, పోలీసు స్టేషనుకు వెళ్లడం మున్నగు విషయాలు నాకు తెలియవు.

నేను అతివాదవర్గ నాయకుడనని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామయ్య చెప్పడం అబద్ధం. నేను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తనే. పార్టీలో లతివాద, వర్గాలు లేవు. 2 వ ముద్దాయి రామచంద్రరాజు మునిసిపల్ కౌన్సిలరు. వారు నూచరుడేగాని, అనుచరుడు కాడు.

"విజయవాడలో ఒకే కమ్యూనిస్టుపార్టీ నుండేటట్టుండి నా నాయకత్వాన పని చేస్తూ ఉన్నది. అయితా రాములు కృష్ణలంకలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త. చలపాని వెంకటరత్నంకు ఆయనకు ఏనాడూ అనుచరుడుకాడు.

"కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంత, రాజకీయ విభేదాలు ఉన్నాయి. అవి ఘర్షణలకు, కొట్లాటలకు దారితీసే రూపంలో ఎప్పుడూలేవు. ఉండవు కూడా. కృష్ణలంకలో జూన్ 8 వ కొట్లాటలు జరిగినట్లు విన్నాను. అది వ్యక్తులమధ్య జరిగినట్లుగాని ఘర్షణ తప్ప, వామపక్షీ, రాజకీయాలకు, పార్టీకి ఎట్టి సంబంధమూలేదు. అతివాద, మితవాదుల మధ్య కొట్లాటలు జరిగినట్లు చెప్పడం దురుద్దేశంతో కూడిన అభూతకల్పన. ఈ కొట్లాటవల్ల ఉభయ వర్గాలమధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయన్న మాట వాస్తవం కాదు.

జూన్ 10 వ తేదీ ఉదయం రెండు దఫాలు కృష్ణలంకలో ఇళ్లు తగలబడడం వాస్తవం. కాని. యిళ్లు తగలబడతాయన్న పుకారు, ప్రజల భయం విషయం నాకు తెలియదు. అక్కడ వెయి ఇళ్లు కాలిపోయినమాట నిజమే. నష్టపడినవారిలో అత్యధిక సంఖ్యాకులు కమ్యూనిస్టుపార్టీని అభిమానించేవారే. ఆ ప్రజను అతివాద మితవాద వర్గాలగా విడదీయడం సరియైనదికాదు. వాస్తవమూకాదు. ఇళ్లు కాలిన వెంటనే కృష్ణలంకకు కమ్యూనిస్టుపార్టీ బాధ్యుగా, బాధితులకు మహాయ పడేందుకు వారికి మనో నిస్థైరం కలుగచేయడానికీ, బాధితులకు రిలీఫ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికీ వెళ్లాను.

పెజ్జోనిపేటలో అగ్ని ప్రమాదం జరిగిన మాట వాస్తవం. కాని దాని పూర్తి వివరాలు తెలియవు. అక్కడివారిలో ఎక్కువ భాగం కమ్యూనిస్టులే.

1962 లో మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పక్షాన పోటీ నమ్మ ఎన్నుకోబడిన మాట వాస్తవం. సుసంపన్నమ్మ కమ్యూనిస్టు అభ్యర్థినికాదు. ఆమె వట్టిన అభివృద్ధి సమితి తరపున పోటి చేసింది. ఆమె అనలు కమ్యూనిస్టుకాదు. రుది కాదు. ఆ పార్టీ సానుభూతిపరురాలు కూడ కాదు. ఆ పాంతం మొదటినుంచీ మా శాసనసభా నియోజకవర్గంలోనిదే. నేను పోటి చేసిన ప్రతి దఫా కాంగ్రెస్‌పై పెద్ద మెజారిటీ వోట్లు కమ్యూనిస్టు అభ్యర్థిగా నాకు వచ్చాయి. అక్కడ నేనంటే వ్యక్తిగతంగాను, కమ్యూనిస్టుపార్టీ యడల చాల ఆదరాభిమానాలు కలిగి ప్రజలు హెచ్చు సంఖ్యలో ఉన్నారు. అతివాద, మితవాద వర్గాలనే సమస్య లేనే లేదు.

'సుసంపన్నమ్మ, శ్రీ రాజగోపాలరావు, వెంకటేశ్వరరావుగార్లు అనుచరులనీ, మితవాద వర్గానికి చెందినదనీ చెప్పడం పూర్తిగా అసత్యం.

"గత 25 సం. లుగా నిజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీలో పని చేస్తున్నాను ఆందులో ఎక్కువభాగం పట్టణ కమిటీ కార్యదర్శిగా పార్టీకి నాయకత్వం వహిస్తూ వచ్చాను. గత 25 ఏళ్ళుగా నేను, నా సహచరులు ప్రజలలో చేసిన కృషి ఫలితంగా నాపాటికి కమ్యూనిస్టుపార్టీ శక్తిని పుంజుకొంటూ, నేటికి విజయవాడలో కాంగ్రెస్ కన్నా బలమయినదిగాను, మొదటి పార్టీగా రూపొందింది. 1962 ఎన్నికలలో విజయవాడ పట్టణంలో పి రెండు శాసనసభా స్థానాలకు వచ్చిన ఎన్నికలలో మొత్తం కాంగ్రెస్‌కు వచ్చిన వోట్లు 46 వేలు. కమ్యూనిస్టుపార్టికి వచ్చిన వోటు 52 వేలు. విస్పష్టంగా కమ్యూనిస్టుపార్టి ప్రజలకు అండగా నిలబడి పెంచిన ప్రధానస్థానం స్థానిక కాంగ్రెస్ నాయకులకు కన్నుగ్రగ తయారయింది. 1946 నుండి ప్రతి శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలోను నేను కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసినమాట నిజమే. ఆయన కోసం సూర్యనారాయణ పని చేశాడని చెప్పిన దానిలో నిజం లేదు.

"మూడవ ముద్దాయి పి. వాగేశ్వరరావు మునిసిపల్ వార్డు ప్లానింగ్ కమిటీ పని చేస్తున్నాడనేది యదార్థమే. 4 వ ముద్దాయి బజాక్ మునిసిపాలిటీలో ఫిట్టర్‌గా పని చేయడం నాకు తెలుసు. సూర్యనారాయణ, అచ్చమ్మ వీరు నా పార్టీకి పని చేశారనడం అబద్ధం.

"శీలంధ్ర ప్రెస్ రాష్ట్ర కమిటీ ఆఫీసులోనిది. నాకు—విజయవాడ పట్టణ కమిటీ—ఆ ప్రెస్‌కు సంబంధించిన ఏ విధంగానూ సంబంధం లేదు. ఆ ప్రెస్‌కు పీపుల్స్ డే అని ఇప్పించి నా మీద సూర్యనారాయణ చెప్పినదానిలో నిజంలేదు. శీలంధ్ర ప్రెస్ దాని మేనేజ్‌మెంట్ వేరుగా ఉన్నాయి.

"నేనంటే సాక్షి సూర్యనారాయణకు గౌరవం అన్న విషయం తెలియదు. ఆయనకు ఎలాగ కమ్యూనిస్టు పార్టీతో సంబంధం లేదు. కమ్యూనిస్టులు దౌర్జన్యవాదులని చెప్పడం ఆ పార్టీపై దుష్ప్రచారం చేయడం మాత్రమే. పార్టీలో చీలికలను గురించి అతను చెప్పినదంతా అభూతకల్పన.

జూన్ 11 వ తేదీ సాయంకాలం అచ్చమ్మను సూర్యనారాయణ రిక్షాలో తీసుకు వచ్చాడన్నమాట అబద్ధం. సీతన్నపేటలో యువజన సంఘం కార్యాలయాన్ని ఈ సంఘానికు దాదాపు రెండు నెలలుగా నేనుగాని, నా కార్యకర్తలుగాని ఇంటగోడ పడిపోవడం వల్ల ఖాళీ చేయబడిందని నాకు తెలుసు. అక్కడ నేనూ, తక్కిన ముఖ్యులమూ సమావేశం కాలేదు. నేను పార్టీ మిత్రవాదులపై కక్ష తీర్చుకోవడం వారి ఇళ్ళు తగలబెట్టడానికి సాక్షి చెప్పిన దానిలో సత్యం ఎంతమాత్రం లేదు. పార్టీ ప్రాణాధారం కలుగుటకు తన్ని ఇయంలో ఈ విషయం మరెవరికీ తెలియదని సూర్యనారాయణ చెప్పడం నేను ఎరుగను. నేను ప్రాణాధారం గాని, భయంగాని కల్పించే చర్యలు ఎన్నడూ చేయలేదు. సూర్యనారాయణ రాజమండ్రి ప్రయాణం విషయం నాకు తెలియదు. అచ్చమ్మ కాలు 5 నిళ్ళక్రితం విరిగిపోయిందన్న సంగతి కూడ తెలియదు.

"రెండవ సాక్షి కొసరాజు బాపిసీడు జూన్ 11 సాయంకాలం యువజన సంఘం ఆఫీసు వద్ద నా కనబడడం అబద్ధం.

నాకు ఇంటిపేళ్ళు ఇటి సమీపంలో 12 వ తేదీ ఉదయం 5 గంటల ప్రాంతంలో ముద్దాయిలు కీరం అచ్చమ్మ చుట్టుపక్కలవారు ఏమంటున్నట్లు చెప్పిన విషయాలు తాను వర్తి రోడ్డుపై ముగ్గురు వ్యక్తులను పరుగెత్తుతున్నవారిని చూడడం నాకు తెలియదు. పిల్ల చన్నయ్య సాక్ష్యంలో చెప్పినవి కూడ తెలియవు. అలాసాక్షి జడ్జీకి చెప్పిన సంగతులు నాకు తెలియవు.

"8 వ సాక్షి చిలకపాటి పూర్ణచంద్రరావు జూన్ 12 తేదీన 5 గం. లకు ఎస్. ఎస్. ఇ. 36 లారీలో ఆకిరిపల్లి వెడుతూ కాలి క్రాసింగ్‌వద్ద గేటు వేసి ఉన్నందున ఆగాడని తెలియదు. అక్కడ వచ్చు చూశాడని చెప్పినది అబద్ధం. నేనూ సైకిళ్లపై ఆ గేట్ వద్దనుంచి నెళ్లిపోయానని చెప్పడం అబద్ధం. పూర్ణచంద్రరావు మంటలను మాడడం, పోలీసు స్టేషనుకు వెళ్లడం మున్నగు విషయాలు నాకు తెలియవు.

నేను అతివాదవర్గ నాయకుడనని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామయ్య చెప్పడం అబద్ధం. నేను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తనే. పార్టీలో లతివాద, వర్గాలు లేవు. 2 వ ముద్దాయి రామచంద్రరాజు మునిసిపల్ కౌన్సిలరు. వారు నూచరుడేగాని, అనుచరుడు కాడు.

"విజయవాడలో ఒకే కమ్యూనిస్టుపార్టి నుండేటట్టుండి నా నాయకత్వాన పని చేస్తూ ఉన్నది. అయితా రాములు కృష్ణలంకలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త. చలపాని వెంకటరత్నంకు ఆయనకు ఏనాడూ అనుచరుడుకాడు.

"కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంత, రాజకీయ విభేదాలు ఉన్నాయి. అవి ఘర్షణలకు, కొట్లాటలకు దారితీసే రూపంలో ఎప్పుడూలేవు. ఉండవు కూడా. కృష్ణలంకలో జూన్ 8 వ కొట్లాటలు జరిగినట్లు విన్నాను. అది వ్యక్తులమధ్య జరిగినట్లుగాని ఘర్షణ తప్ప, వామపక్షీ, రాజకీయాలకు, పార్టీకి ఎట్టి సంబంధమూలేదు. అతివాద, మితవాదుల మధ్య కొట్లాటలు జరిగినట్లు చెప్పడం దురుద్దేశంతో కూడిన అభూతకల్పన. ఈ కొట్లాటవల్ల ఉభయ వర్గాలమధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయన్న మాట వాస్తవం కాదు.

జూన్ 10 వ తేదీ ఉదయం రెండు దఫాలు కృష్ణలంకలో ఇళ్లు తగలబడడం వాస్తవం. కాని. యిళ్లు తగలబడతాయన్న పుకారు, ప్రజల భయం విషయం నాకు తెలియదు. అక్కడ వెయి ఇళ్లు కాలిపోయినమాట నిజమే. నష్టపడినవారిలో అత్యధిక సంఖ్యాకులు కమ్యూనిస్టుపార్టీని అభిమానించేవారే. ఆ ప్రజను అతివాద మితవాద వర్గాలగా విడదీయడం సరియైనదికాదు. వాస్తవమూకాదు. ఇళ్లు కాలిన వెంటనే కృష్ణలంకకు కమ్యూనిస్టుపార్టీ బాధ్యుగా, బాధితులకు మహాయ పడేందుకు వారికి మనో నిస్థైరం కలుగచేయడానికీ, బాధితులకు రిలీఫ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికీ వెళ్లాను.

పెజ్జోనిపేటలో అగ్ని ప్రమాదం జరిగిన మాట వాస్తవం. కాని దాని పూర్తి వివరాలు తెలియవు. అక్కడివారిలో ఎక్కువ భాగం కమ్యూనిస్టులే.

1962 లో మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పక్షాన పోటీ నమ్మ ఎన్నుకోబడిన మాట వాస్తవం. సుసంపన్నమ్మ కమ్యూనిస్టు అభ్యర్థినికాదు. ఆమె వట్టిన అభివృద్ధి సమితి తరపున పోటి చేసింది. ఆమె అసలు కమ్యూనిస్టుకాదు. రుది కాదు. ఆ పార్టీ సానుభూతిపరురాలు కూడ కాదు. ఆ పాంతం మొదటినుంచీ మా శాసనసభా నియోజకవర్గంలోనిదే. నేను పోటి చేసిన ప్రతి దఫా కాంగ్రెస్‌పై పెద్ద మెజారిటీ వోట్లు కమ్యూనిస్టు అభ్యర్థిగా నాకు వచ్చాయి. అక్కడ నేనంటే వ్యక్తిగతంగాను, కమ్యూనిస్టుపార్టీ యడల చాల ఆదరాభిమానాలు కలిగి ప్రజలు హెచ్చు సంఖ్యలో ఉన్నారు. అతివాద, మితవాద వర్గాలనే సమస్య లేనే లేదు.

'సుసంపన్నమ్మ, శ్రీ రాజగోపాలరావు, వెంకటేశ్వరరావుగార్లు అనుచరులనీ, మితవాద వర్గానికి చెందినదనీ చెప్పడం పూర్తిగా అసత్యం.

"గత 25 సం. లుగా నిజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీలో పని చేస్తున్నాను ఆందులో ఎక్కువభాగం పట్టణ కమిటీ కార్యదర్శిగా పార్టీకి నాయకత్వం వహిస్తూ వచ్చాను. గత 25 ఏళ్ళుగా నేను, నా సహచరులు ప్రజలలో చేసిన కృషి ఫలితంగా నాపాటికి కమ్యూనిస్టుపార్టీ శక్తిని పుంజుకొంటూ, నేటికి విజయవాడలో కాంగ్రెస్ కన్నా బలమయినదిగాను, మొదటి పార్టీగా రూపొందింది. 1962 ఎన్నికలలో విజయవాడ పట్టణంలో పి రెండు శాసనసభా స్థానాలకు వచ్చిన ఎన్నికలలో మొత్తం కాంగ్రెస్‌కు వచ్చిన వోట్లు 46 వేలు. కమ్యూనిస్టుపార్టికి వచ్చిన వోటు 52 వేలు. విస్పష్టంగా కమ్యూనిస్టుపార్టి ప్రజలకు అండగా నిలబడి పెంచిన ప్రధానస్థానం స్థానిక కాంగ్రెస్ నాయకులకు కన్నుగ్రగ తయారయింది. 1946 నుండి ప్రతి శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలోను నేను కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసినమాట నిజమే. ఆయన కోసం సూర్యనారాయణ పని చేశాడని చెప్పిన దానిలో నిజం లేదు.

"మూడవ ముద్దాయి పి. వాగేశ్వరరావు మునిసిపల్ వార్డు ప్లానింగ్ కమిటీ పని చేస్తున్నాడనేది యదార్థమే. 4 వ ముద్దాయి బజాక్ మునిసిపాలిటీలో ఫిట్టర్‌గా పని చేయడం నాకు తెలుసు. సూర్యనారాయణ, అచ్చమ్మ వీరు నా పార్టీకి పని చేశారనడం అబద్ధం.

"శీలంధ్ర ప్రెస్ రాష్ట్ర కమిటీ ఆఫీసులోనిది. నాకు—విజయవాడ పట్టణ కమిటీ—ఆ ప్రెస్‌కు సంబంధించిన ఏ విధంగానూ సంబంధం లేదు. ఆ ప్రెస్‌కు పీపుల్స్ డే అని ఇప్పించి నా మీద సూర్యనారాయణ చెప్పినదానిలో నిజంలేదు. శీలంధ్ర ప్రెస్ దాని మేనేజ్‌మెంట్ వేరుగా ఉన్నాయి.

"నేనంటే సాక్షి సూర్యనారాయణకు గౌరవం అన్న విషయం తెలియదు. ఆయనకు ఎలాగ కమ్యూనిస్టు పార్టీతో సంబంధం లేదు. కమ్యూనిస్టులు దౌర్జన్యవాదులని చెప్పడం ఆ పార్టీపై దుష్ప్రచారం చేయడం మాత్రమే. పార్టీలో చీలికలను గురించి అతను చెప్పినదంతా అభూతకల్పన.

జూన్ 11 వ తేదీ సాయంకాలం అచ్చమ్మను సూర్యనారాయణ రిక్షాలో తీసుకు వచ్చాడన్నమాట అబద్ధం. సీతన్నపేటలో యువజన సంఘం కార్యాలయాన్ని ఈ సంఘానికు దాదాపు రెండు నెలలుగా నేనుగాని, నా కార్యకర్తలుగాని ఇంటగోడ పడిపోవడం వల్ల ఖాళీ చేయబడిందని నాకు తెలుసు. అక్కడ నేనూ, తక్కిన ముఖ్యులమూ సమావేశం కాలేదు. నేను పార్టీ మిత్రవాదులపై కక్ష తీర్చుకోవడం వారి ఇళ్ళు తగలబెట్టడానికి సాక్షి చెప్పిన దానిలో సత్యం ఎంతమాత్రం లేదు. పార్టీ ప్రాణాధారం కలుగుటకు తన్ని ఇయంలో ఈ విషయం మరెవరికీ తెలియదని సూర్యనారాయణ చెప్పడం నేను ఎరుగను. నేను ప్రాణాధారం గాని, భయంగాని కల్పించే చర్యలు ఎన్నడూ చేయలేదు. సూర్యనారాయణ రాజమండ్రి ప్రయాణం విషయం నాకు తెలియదు. అచ్చమ్మ కాలు 5 నిళ్ళక్రితం విరిగిపోయిందన్న సంగతి కూడ తెలియదు.

"రెండవ సాక్షి కొసరాజు బాపిసీడు జూన్ 11 సాయంకాలం యువజన సంఘం ఆఫీసు వద్ద నా కనబడడం అబద్ధం.

నాకు ఇంటిపేళ్ళు ఇటి సమీపంలో 12 వ తేదీ ఉదయం 5 గంటల ప్రాంతంలో ముద్దాయిలు కీరం అచ్చమ్మ చుట్టుపక్కలవారు ఏమంటున్నట్లు చెప్పిన విషయాలు తాను వర్తి రోడ్డుపై ముగ్గురు వ్యక్తులను పరుగెత్తుతున్నవారిని చూడడం నాకు తెలియదు. పిల్ల చన్నయ్య సాక్ష్యంలో చెప్పినవి కూడ తెలియవు. అలాసాక్షి జడ్జీకి చెప్పిన సంగతులు నాకు తెలియవు.

"8 వ సాక్షి చిలకపాటి పూర్ణచంద్రరావు జూన్ 12 తేదీన 5 గం. లకు ఎస్. ఎస్. ఇ. 36 లారీలో ఆకిరిపల్లి వెడుతూ కాలి క్రాసింగ్‌వద్ద గేటు వేసి ఉన్నందున ఆగాడని తెలియదు. అక్కడ వచ్చు చూశాడని చెప్పినది అబద్ధం. నేనూ సైకిళ్లపై ఆ గేట్ వద్దనుంచి నెళ్లిపోయానని చెప్పడం అబద్ధం. పూర్ణచంద్రరావు మంటలను మాడడం, పోలీసు స్టేషనుకు వెళ్లడం మున్నగు విషయాలు నాకు తెలియవు.

నేను అతివాదవర్గ నాయకుడనని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామయ్య చెప్పడం అబద్ధం. నేను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తనే. పార్టీలో లతివాద, వర్గాలు లేవు. 2 వ ముద్దాయి రామచంద్రరాజు మునిసిపల్ కౌన్సిలరు. వారు నూచరుడేగాని, అనుచరుడు కాడు.

"విజయవాడలో ఒకే కమ్యూనిస్టుపార్టి నుండేటట్టుండి నా నాయకత్వాన పని చేస్తూ ఉన్నది. అయితా రాములు కృష్ణలంకలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త. చలపాని వెంకటరత్నంకు ఆయనకు ఏనాడూ అనుచరుడుకాడు.

"కమ్యూనిస్టు పార్టీలో సిద్ధాంత, రాజకీయ విభేదాలు ఉన్నాయి. అవి ఘర్షణలకు, కొట్లాటలకు దారితీసే రూపంలో ఎప్పుడూలేవు. ఉండవు కూడా. కృష్ణలంకలో జూన్ 8 వ కొట్లాటలు జరిగినట్లు విన్నాను. అది వ్యక్తులమధ్య జరిగినట్లుగాని ఘర్షణ తప్ప, వామపక్షీ, రాజకీయాలకు, పార్టీకి ఎట్టి సంబంధమూలేదు. అతివాద, మితవాదుల మధ్య కొట్లాటలు జరిగినట్లు చెప్పడం దురుద్దేశంతో కూడిన అభూతకల్పన. ఈ కొట్లాటవల్ల ఉభయ వర్గాలమధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయన్న మాట వాస్తవం కాదు.

జూన్ 10 వ తేదీ ఉదయం రెండు దఫాలు కృష్ణలంకలో ఇళ్లు తగలబడడం వాస్తవం. కాని. యిళ్లు తగలబడతాయన్న పుకారు, ప్రజల భయం విషయం నాకు తెలియదు. అక్కడ వెయి ఇళ్లు కాలిపోయినమాట నిజమే. నష్టపడినవారిలో అత్యధిక సంఖ్యాకులు కమ్యూనిస్టుపార్టీని అభిమానించేవారే. ఆ ప్రజను అతివాద మితవాద వర్గాలగా విడదీయడం సరియైనదికాదు. వాస్తవమూకాదు. ఇళ్లు కాలిన వెంటనే కృష్ణలంకకు కమ్యూనిస్టుపార్టీ బాధ్యుగా, బాధితులకు మహాయ పడేందుకు వారికి మనో నిస్థైరం కలుగచేయడానికీ, బాధితులకు రిలీఫ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికీ వెళ్లాను.

పెజ్జోనిపేటలో అగ్ని ప్రమాదం జరిగిన మాట వాస్తవం. కాని దాని పూర్తి వివరాలు తెలియవు. అక్కడివారిలో ఎక్కువ భాగం కమ్యూనిస్టులే.

1962 లో మునిసిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పక్షాన పోటీ నమ్మ ఎన్నుకోబడిన మాట వాస్తవం. సుసంపన్నమ్మ కమ్యూనిస్టు అభ్యర్థినికాదు. ఆమె వట్టిన అభివృద్ధి సమితి తరపున పోటి చేసింది. ఆమె అసలు కమ్యూనిస్టుకాదు. రుది కాదు. ఆ పార్టీ సానుభూతిపరురాలు కూడ కాదు. ఆ పాంతం మొదటినుంచీ మా శాసనసభా నియోజకవర్గంలోనిదే. నేను పోటి చేసిన ప్రతి దఫా కాంగ్రెస్‌పై పెద్ద మెజారిటీ వోట్లు కమ్యూనిస్టు అభ్యర్థిగా నాకు వచ్చాయి. అక్కడ నేనంటే వ్యక్తిగతంగాను, కమ్యూనిస్టుపార్టీ యడల చాల ఆదరాభిమానాలు కలిగి ప్రజలు హెచ్చు సంఖ్యలో ఉన్నారు. అతివాద, మితవాద వర్గాలనే సమస్య లేనే లేదు.

'సుసంపన్నమ్మ, శ్రీ రాజగోపాలరావు, వెంకటేశ్వరరావుగార్లు అనుచరులనీ, మితవాద వర్గానికి చెందినదనీ చెప్పడం పూర్తిగా అసత్యం.

"గత 25 సం. లుగా నిజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీలో పని చేస్తున్నాను ఆందులో ఎక్కువభాగం పట్టణ కమిటీ కార్యదర్శిగా పార్టీకి నాయకత్వం వహిస్తూ వచ్చాను. గత 25 ఏళ్ళుగా నేను, నా సహచరులు ప్రజలలో చేసిన కృషి ఫలితంగా నాపాటికి కమ్యూనిస్టుపార్టీ శక్తిని పుంజుకొంటూ, నేటికి విజయవాడలో కాంగ్రెస్ కన్నా బలమయినదిగాను, మొదటి పార్టీగా రూపొందింది. 1962 ఎన్నికలలో విజయవాడ పట్టణంలో పి రెండు శాసనసభా స్థానాలకు వచ్చిన ఎన్నికలలో మొత్తం కాంగ్రెస్‌కు వచ్చిన వోట్లు 46 వేలు. కమ్యూనిస్టుపార్టికి వచ్చిన వోటు 52 వేలు. విస్పష్టంగా కమ్యూనిస్టుపార్టి ప్రజలకు అండగా నిలబడి పెంచిన ప్రధానస్థానం స్థానిక కాంగ్రెస్ నాయకులకు కన్నుగ్రగ తయారయింది. 1946 నుండి ప్రతి శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలోను నేను కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసినమాట నిజమే. ఆయన కోసం సూర్యనారాయణ పని చేశాడని చెప్పిన దానిలో నిజం లేదు.

"మూడవ ముద్దాయి పి. వాగేశ్వరరావు మునిసిపల్ వార్డు ప్లానింగ్ కమిటీ పని చేస్తున్నాడనేది యదార్థమే. 4 వ ముద్దాయి బజాక్ మునిసిపాలిటీలో ఫిట్టర్‌గా పని చేయడం నాకు తెలుసు. సూర్యనారాయణ, అచ్చమ్మ వీరు నా పార్టీకి పని చేశారనడం అబద్ధం.

"శీలంధ్ర ప్రెస్ రాష్ట్ర కమిటీ ఆఫీసులోనిది. నాకు—విజయవాడ పట్టణ కమిటీ—ఆ ప్రెస్‌కు సంబంధించిన ఏ విధంగానూ సంబంధం లేదు. ఆ ప్రెస్‌కు పీపుల్స్ డే అని ఇప్పించి నా మీద సూర్యనారాయణ చెప్పినదానిలో నిజంలేదు. శీలంధ్ర ప్రెస్ దాని మేనేజ్‌మెంట్ వేరుగా ఉన్నాయి.

"నేనంటే సాక్షి సూర్యనారాయణకు గౌరవం అన్న విషయం తెలియదు. ఆయనకు ఎలాగ కమ్యూనిస్టు పార్టీతో సంబంధం లేదు. కమ్యూనిస్టులు దౌర్జన్యవాదులని చెప్పడం ఆ పార్టీపై దుష్ప్రచారం చేయడం మాత్రమే. పార్టీలో చీలికలను గురించి అతను చెప్పినదంతా అభూతకల్పన.

జూన్ 11 వ తేదీ సాయంకాలం అచ్చమ్మను సూర్యనారాయణ రిక్షాలో తీసుకు వచ్చాడన్నమాట అబద్ధం. సీతన్నపేటలో యువజన సంఘం కార్యాలయాన్ని ఈ సంఘానికు దాదాపు రెండు నెలలుగా నేనుగాని, నా కార్యకర్తలుగాని ఇంటగోడ పడిపోవడం వల్ల ఖాళీ చేయబడిందని నాకు తెలుసు. అక్కడ నేనూ, తక్కిన ముఖ్యులమూ సమావేశం కాలేదు. నేను పార్టీ మిత్రవాదులపై కక్ష తీర్చుకోవడం వారి ఇళ్ళు తగలబెట్టడానికి సాక్ష

శ్రీ అల్లారెడ్డి చంద్రమోహనరెడ్డి
బి. ఏ., యిల్. బి. ఏ.,

ఏరు ప్రముఖ మైకా గని యజమానులు శ్రీ అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ శ్యామసుందర రెడ్డిగార్ల సోదరుడు, 'కోట' వాస్తవ్యులు శ్రీ అల్లారెడ్డి జయరామరెడ్డిగారి చతుర్థపుత్రుడు. తే 7-9-'64 న ఏర్‌ఫ్రాన్సు విమానంలో అమెరికా దేశంలోని అట్లాంటా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించుటకు గాను వీరు వెళ్ళిరి.

19-20 వేల కోట్ల మధ్య చతుర్థ ప్రణాళిక పెట్టుబడి

జాతీయాభివృద్ధి మండలికి ప్రణాళికా సంఘం సిఫార్సుచేసే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 :

చతుర్థప్రణాళికకు కేటాయించే పెట్టుబడి రు 19,000 కోట్లు, రు 20,000 కోట్లమధ్య ఉండాలని ప్రణాళికాసంఘం జాతీయాభివృద్ధి మండలికి సిఫార్సు చేయనున్నట్టు తెలుస్తున్నది. ఈ మండలి అక్టోబరు 27 వ తేదీన ఇక్కడ సమావేశం కానున్నది.

అయితే కార్యబృందం సిఫార్సులను పరిశీలించిన మీదట ప్రణాళికాసంఘం ఆమోదించిన కార్యక్రమాల కయ్యేఖర్చు సుమారు రు 25,000 కోట్లదాకా ఉండవచ్చునని తేలివుంది.

కనబడుతున్న ఆర్థికవనరులు, ఆమోదించబడిన కార్యక్రమావసరాలమధ్య రు 6,000 కోట్ల తేడా ఉన్నది. ఈ తేడాను భర్తీచేసే మార్గాలు, చర్యలనుగూర్చి ప్రస్తుతం ప్రణాళికాసంఘం పరిశీలన చేస్తున్నది.

ఈ సందర్భంలో ప్రణాళికాసంఘం ఆలోచనలో అనేక ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో ఒకటి ప్రణాళికాసంఘం తరఫున కిరిమైన ప్రతిపాదనలు నేటినీ సమర్పించుకుండా, నిర్ణయాన్ని జాతీయాభివృద్ధి సంఘానికే వదిలివేయాలని సూచిస్తున్నది. మరొక ప్రతిపాదన—భారతీయ ప్రణాళికలో ఇట్టి తేడాను భర్తీ చేయడానికి అనుసరించిన పద్ధతినే చతుర్థప్రణాళికలో ఇంకా ఎక్కువ స్థాయిలో కొనసాగించాలని సూచిస్తున్నది.

కాని ఇటువంటి వైఖరివల్ల అనిశ్చితపరిస్థితి విపరీతంగా ఏర్పడుతుందని, ద్రవ్యోల్బణపు పత్తిదులకు ప్రోత్సాహం లభిస్తుందని ఎక్కువమంది భావిస్తున్నారు. ఈ సమస్యా పరిష్కారానికి ప్రణాళికాసంఘం ఖచ్చితమైన సిఫార్సులు చేయాలని వారు అంటున్నారు. ఒకవైపు సమ్మువల్లనప్పు ఆదాయపుపన్ను అను పెంచుతూ, వేరొకవైపు కార్యక్రమాల ఖర్చును తగ్గించే అవకాశాలను పరిశీలించటానికి వచ్చేవారం మంత్రులస్థాయిలో ఒకరున సమావేశాలు జరుగుతాయని భావిస్తున్నారు.

కొత్తగా సమ్ములువేసి ఆదాయాన్ని పెంచటానికిగాని, వచ్చే రెండుమూడేళ్ళలో పెద్ద పెట్టున లోటుదారీద్రవ్యపు పద్ధతులను అనుసరించడానికిగాని ప్రధాని శ్రీ శాస్త్రి ఆయిష్టతను చూపుతున్నారు. ప్రణాళికా సంఘానికి, ఆర్థికశాఖకు ఎదురవుతున్న చిక్కు ఇది. భారీపరిశ్రమలలో కొత్త పెట్టుబడులను వాయిదావేయాలని ప్రధాని ప్రతిపాదించివున్నారు. ఇందుకు సంబంధించిన మంత్రిత్వశాఖలు తమ అధీనంలో ఉన్న ప్రాజెక్టులను వాయిదావేయటానికి ఇష్టంచూపటం లేదు. ఈ అంశంకూడా గట్టి చిక్కులను తీసుకునివస్తున్నదని తోస్తున్నది.

ఈ పద్దుక్రింద ప్రస్తుత ప్రణాళికలో రు 80 కోట్లదాకా మిగల్చవచ్చునని ప్రధాని ప్రకటించివున్నారు కాని ఈ విషయంలో చేసుకున్న ఖచ్చితమైన ప్రతిపాదనలు ఆ మొత్తాన్ని సాధించేవిగా కల్పించడంలేదు.

(ఇ. పి. ఏ)

ఆరోగ్య సిబ్బంది శిక్షణ, వైద్య విద్యలకు ప్రాధాన్యం

ప్రపంచ ఆరోగ్య సంస్థకు జకీర్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 :

ఆగ్నేయాసియా ప్రాంతంలో అంటురోగాల అదుపు, నిర్మూలన కృషిలో ప్రపంచఆరోగ్య సంస్థ సాధించిన అభివృద్ధిని ఉప రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్ నేడు అభినందించారు.

ఇంక ఈ సంస్థ అంటురోగాల నివారణ కిస్తున్న ప్రాధాన్యతను ఆరోగ్యసిబ్బందికి శిక్షణ గరపటానికి, వైద్యవిద్యకు ఎక్కువ చూపవలసిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. అయనక్కడ కొత్తగా నిర్మించబడిన ప్రపంచ ఆరోగ్యభవనంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ సంఘంయొక్క వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

ప్రపంచంలో ఇప్పుడు వైద్యవిజ్ఞానం ఎక్కువగా ఉన్నదని రోగాల నివారణకు ఈ విజ్ఞానం మానవానికానికి శక్తివంతమైన అనేక సాధనాలను అందచేసిందని ఉపరాష్ట్రపతి తెల్పారు. అయితే ఈ సాధనాలను ఉపగించుకోవటానికి ఆగ్నేయాసియాలో తగినంత ఆర్థికవనతి లేదు. విధులకొరతకు తోడు ఈ దేశాలలో ఆరోగ్య సిబ్బందికూడా కొరవడియున్నది. ఇప్పటికంక ప్రపంచ ఆరోగ్యసంస్థ వైద్యవిద్యాభ్యాసానికి ప్రధాన్యత యివ్వవలసి ఉన్నదని శ్రీ జకీర్ సూచించారు.

వైద్యవిద్యలో నిపుణులకు స్వల్పకాలిక ఉన్నత కోర్సులను నడపటమేకాకుండా మామూలు వైద్యులకు రిఫ్రెషర్‌కోర్సులను కూడా నిర్వహించాలని ఆయన సూచించారు.

ఆగ్నేయాసియాలోని ప్రతిదేశంలో దేశవ్యాప్తంగా సమగ్రమైన ఒక ఆరోగ్య విద్యా కార్యక్రమం ఉండటం అవసరమని ఆయన నొక్కి వక్కాణించారు.

మానవాభ్యుదయానికి అతి ముఖ్యమైనది ప్రజల ఆరోగ్యాభివృద్ధి అని ఆయన అన్నారు. ఇందుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ సాగిస్తున్న కృషి విజయవంతంకావాలని ఆయన కాంక్షించారు. ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ మాట్లాడుతూ ఆగ్నేయాసియా ప్రాంతంలో అంటురోగాల నివారణలో, వైద్య విద్యను అభివృద్ధిపరచటంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ సాధించిన ఫలితాలనుగూర్చి వివరించారు.

ఈ సమావేశం వారంరోజులు జరుగుతుంది. సమావేశంలో ప్రపంచ ఆరోగ్యసంస్థలో సభ్యత్వం ఉన్న తొమ్మిది ఆగ్నేయాసియా రాజ్యాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఆదేశాలు భారత్, అఫ్గనిస్తాన్, బర్మా, సింహళదేశం, ఇండోనీషియా, మంగోలియా, నేపాల్, థాయ్‌లాండ్, మాలి పులకు ప్రాతినిధ్యంవహిస్తున్న బ్రిటన్.

కడప జిల్లాలో కలరా ఉధృతం

కడప, సెప్టెంబరు 22 :

ఈ నెల 8 నుండి 16 వ తేదీవరకు కుండపోతగా వర్షము కురిసిన ఫలితంగా కడపజిల్లాలో నదులు, కాలువలను అనుకొనివున్న గ్రామాలన్నిటిలో కలరా ఉధృతమైనట్లు తెలుస్తున్నది.

కలరావ్యాధి ఇతర గ్రామాలకు వ్యాపించకుండా సత్వరచర్యలు తీసుకోవలసిన అధికారులు, కలరా సోకినవారికి చికిత్సచేసేందుకయ్యే ఖర్చు ఎవరు భరించాలన్న విషయమై నెమ్మదిగా చర్చలు జరుపుతూ కూర్చున్నట్లు తెలుస్తున్నది.

కడపజిల్లాలో కలరాసోకడం ఆగస్టు 4 న ప్రారంభమైంది. ఆరోగ్యశాఖాధికారులు ప్రజలకు టీకాలు వేయడంద్వారాను, తదితర నిరోధకచర్యలు తీసుకోవడంద్వారాను కలరావ్యాధిని అదుపులోకి తేవడమైనదని చెప్పబడినది. ఆగస్టు 4 వ తేదీనుండి ఈ నెల 12 వ తేదీ వరకు జిల్లాలోని 33 గ్రామాలలో మొత్తం 241 మందికి కలరాసోగా 98 మంది చనిపోయారని అధికారవర్గాలవారు చెప్పినదాన్ని బట్టి తెలుస్తున్నది. ఈనెల 8 నుండి 16వ తేదీవరకు కుండపోతగా వర్షముకురిసి జిల్లాలోని వదులకు, కాల్వలకు వరదలు వచ్చినందున వాటిని అనుకొనివున్న గ్రామాలన్నిటిలో కలరా ఉధృతమైనట్లు తెలుస్తున్నది. ఈనెల 16వ తేదీవరకు అందిన సమాచారాన్నిబట్టి దిగువ పల్లిలో 16 మందికి, నల్లపురెడ్డిపల్లిలో 4 గురికి, కొత్తపల్లిలో ఒకరికి, నాలికోటిలో ఒకరికి, కడపపట్టణములో ముగ్గురికి, దేవుని కడపలో ఒకరికి, కమలాపురంతాలూకా పెద్ద చెప్పల్లిలో ఒకరికి కలరా సోకినట్లు తెలిసింది.

పత్రికావిలేఖరులు స్థానిక గవర్నమెంట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ సూపరింటెండెంటును కలుసుకొని, కలరావ్యాధి నిరోధానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడుగగా, ఆస్పత్రిలో చేర్చుకోబడిన కలరా రోగులకు ఆహారం, ఉపచారం మొదలైన వైద్యసదుపాయాలు కల్పించటం మాత్రమే తమ బాధ్యతనీ, వైద్యచికిత్స చేసేందుకు అవసరమైన మందులు పంపడంద్వారా కలరా రోగులకు వైద్యచికిత్స జరిగేట్లు చూడటం పురపాలక సంఘంవారి, జిల్లా ఆరోగ్యశాఖాధికారి బాధ్యతనీ ఆయన చెప్పారు. బడ్జెట్‌లో గవర్నమెంట్ హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్‌కు చేసిన కేటాయింపు కూడా అయిపోయిందనీ, అదనపు కేటాయింపుకై వ్రాశామనీ, గనుక ప్రభుత్వమునుండి మందూరు లభించనిదే కొత్తగా మందులు కొనడం తనకు సాధ్యపడదనికూడా ఆయన చెప్పారు.

పత్రికా విలేఖరులు మున్సిపల్ కమీషనర్‌ను కలుసుకొని, హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ ఆవరణలోని మున్సిపల్ ఐసోలేషన్ షెడ్లలోని కలరా రోగులకు మందులు, మంచాలు, బ్లాంకెట్లు వగైరా సమకూర్చేందుకు పురపాలక సంఘం తాలూకు నిధులనుండి ఎంతడబ్బు యివ్వబోతున్నారని అడుగగా, గవర్నమెంట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లో చేర్చుకోబడినట్లు చెప్పబడుతున్న 124 మంది కలరా రోగులలో 10 మంది మాత్రమే కడపపట్టణానికి చెందినవారనీ, తక్కినవారు గ్రామాలకు చెందినవారనీ, కడపపట్టణములో కలరా సోకి ఆస్పత్రిలో చేర్చుకోబడే వారికిగాను పురపాలక సంఘం నిధులనుండి ఎంత మొత్తంయినా ఖర్చుచేసేందుకు తమకేలాంటి ఆక్షేపణవుండదనీ, గ్రామాలనుండి వచ్చిన కలరా రోగులకు గాను డబ్బు ఖర్చుచేయడం తమకు సాధ్యపడదనీ ఆయన చెప్పారు. మందులు, మంచాలు, బ్లాంకెట్లు వగైరాలకుగాకు యీ వరకే నాలుగైదు నూర్ల రూపాయలు ఖర్చుచేశామనికూడా ఆయన చెప్పారు.

పత్రికా విలేఖరులు జిల్లా ఆరోగ్యశాఖాధికారిని కలుసుకుని, కలరా సోకినవారి విషయమై అడుగగా, వీరు ఆస్పత్రికి సంబంధించిన ప్రాంతంవారు, వీరు ఆస్పత్రికి సంబంధించని ప్రాంతము వారనే విచక్షణలేకుండా కలరా రోగులకు ఆహారం, ఉపచారము మొదలైన వైద్యసౌకర్యాలు కల్పించటమే గాకుండా వారికి చికిత్సచేయటం కూడా గవర్నమెంట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ సూపరింటెండెంటు బాధ్యతని చెప్పారు.

దూర ప్రాంతాలనుండి వచ్చిన రోగులు ప్రమాదస్థితిలో వుండగా, నియమ నిబంధనలంటూ వారికి చికిత్సచేయడంలో తాత్సారం జరుగకుండా చూడాలని పత్రికా విలేఖరులు అనగా పై అధికారులనుండి సమాధానము లేదు.

ఇక గవర్నమెంట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్ ఆవరణలో మున్సిపల్ ఐసోలేషన్ షెడ్లు, టి. బి. వార్డులు, యితర అంటురోగాలకు గురయినవారికి చికిత్సచేసే గదులువున్న ప్రాంతంలో రెండు అడుగులలోతు పీళ్ళు నిలిచివున్నాయి. కలరా రోగులున్న షెడ్లు, టి.బి. వార్డుల చుట్టు ప్రక్కల పారిశుధ్యం సంతృప్తికరంగా లేదు. కలరా రోగులున్న షెడ్లకు ప్రక్క గోడలుకాని, రోగులకు ఎండతగులకుండా, వాళ్లు వర్షానికి తడువకుండా ఏలాటి రక్షణలేదు. ఈ విషయాలను ఆస్పత్రి సూపరింటెండెంటు దృష్టికితేగా, ఆ ప్రాంతాన్ని 'లెవెల్' చేయవలసిందిగా కోరుతూ పబ్లిక్ వర్క్సు శాఖవారికి చాలాకాలం క్రితమే వ్రాశానీ, కలరా రోగులున్న షెడ్లు కడపపురపాలక సంఘానికి చెందినదిగనుక ఆ షెడ్లకు ప్రక్కగోడలు ఏర్పాటుచేయడం, రోగులకు ఎండ వానలనుండి రక్షణకల్పించే బాధ్యత పూర్తిగా పురపాలక సంఘానిదేనని ఆయన చెప్పారు.

సైగాన్ లో సమ్మె అంతం

సైగాన్, సెప్టెంబర్ 21 : సైగాన్‌లో నేటి ఉదయం ప్రారంభమైన సమ్మె సాయంత్రానికల్లా అంతం అయిపోయింది. పనివారు తిరిగి పనులలో ప్రవేశిస్తున్నారు.

బలముగా మరియు ఓపిగ్గా ఉండుటకు

సాతె మాల్టెక్స్ బిస్కట్లు

సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి. పూనా-2

Herus' SBC-221 TEL

"వీణ మీటుతున్నప్పుడు నాదం రకరకాలుగా వుండి, అద్భుతంగా, హాయిగా ఎంతో భావగర్భితంగా వీనులవిందుగా వుంటుంది. వాయిద్యంలోని స్వల్ప వ్యత్యాసాలను కూడా శ్రోతలు యిట్టే పట్టేయగలరు. ఫిలిప్స్ రేడియో బాగా, స్పష్టంగా వినిపిస్తుంది. అందుకే అదంటే నాకు చాలా యిష్టం"

వీణా విద్వాన్ యస్. బాలచందర్

వీణ వాయిద్యంలో బాలచందర్ సహనేర్పరని ప్రసిద్ధి. శ్రవణానందంగా వారువాయించే రీతులనుబట్టి యీ అతిప్రాచీన వాయిద్యాన్ని ఎన్ని విధాలుగా నైనా వాయించవచ్చును.

ఫిలిప్స్ ప్రపంచ ప్రఖ్యాతిబడసినది. ఫిలిప్స్ నమ్మకమైనది. భారతదేశంలో ఫిలిప్స్ మాత్రమే వీటిని నివేదించ గలుగుతున్నారు: ■ విశిష్టమైన 'నోవోసోనిక్' లక్షణాలు ■ అధునిక 'లో-లైన్' డిజైన్ ■ దేశమంతటా ఎక్కడి కక్కడ ప్రత్యేక డీలర్లు ఫిలిప్స్ ఫ్యాక్టరీలలో ప్రత్యేక శిక్షణ పొందినందున నమ్మకంగా, జాగ్రత్తగా మరమ్మత్తుచేసి మీకు తోడ్పడుతారు.

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

PHILIPS

ఎశిష్టమైన రకము ★ అనేక నమూనాలు

IWTPHR 1471

ముఖ్యకేంద్రాలలో అక్టోబర్ 1 విడుదల



ప్రసాది పిక్చర్స్ వారి

బేటి బేటే (హిందీ)

BETI BETE బేటీ బేటే

సునీల్‌దత్.. జమున.. సరోజాదేవి

నిర్మాత-దర్శకుడు L.V. ప్రసాద్

సంగీతం శంకర్-జైకిషన్

పూర్ణా బిజ

కొత్త విధంగా తయారైన

సన్‌లైట్

అధిక కాంతిగా ఉతుకుతుంది!

కొత్తవిధంగా తయారైన సన్‌లైట్‌కు నరికొత్త కాగితపు మూత; సుందరమైన కొత్త ఆకారంగలదు. అంతేగాక... దాని 'అధిక కాంతిగా చేసే శక్తి' ఉతుకుతుకునకూ మీ బట్టలను అతి కాంతిగా చేస్తుంది...

అధిక తెల్లగాను, అధిక కాంతిగాను ఉతుకుతుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

(S. 53-140 TL)

తప్పక చూడండి!

ఆర్.ఆర్.పిక్చర్స్

—MOULIS



అందమైన డిజైను
సాటిలేని ఇంజనీరింగు
నైపుణ్యం

భారతదేశంలో ఎంతో ప్రజాదరణ పొందిన పంకాలు

తీర్చిదిద్దిన ఆకారం. ఇబ్బంది లేకుండా పనిచేస్తాయి. వాడుటకయ్యే ఖర్చు చాలా తక్కువ — ఇవేకాదు. ఇంకా అనేక మంచి లక్షణాలున్నాయి. నేడు ఓరియంట్ పంకాలు మిక్కిలి ప్రజాదరణ పొందుట కిదే కారణం.

ఓరియంట్ ఎంకా

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా.11

డిస్ట్రిబ్యూటర్లు: మద్రాసు రాష్ట్రమునకు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్, 26, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు-1, ఫోన్: 23615 & 24906; బ్రాంచి: 143, ఉత్తరఆవని మూల వీధి, మధురై-1, కేరళలో బ్రాంచి: మహాత్మాగాంధి రోడ్, ఎర్నాకులం-6.

ASP/DGI 6/64

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad 42703.